

నోరు లేని మేకల్నే బలి ఇస్తారు.
సింహాల్ని బలివ్వరు, గుర్తించుకోండి.
- డా. బిఆర్ అంబేద్కర్

REGD NO : APTEL 16144

# జన స్వరం

పవర్ అక్షరమే ఆయుధం

www.Janaswaram.com

**పాఠకులకు విజ్ఞప్తి**

జనస్వరం న్యూస్ తెలుగు వారపత్రిక ద్వారా తక్కువ ఖర్చుతో పుట్టినరోజు శుభాకాంక్షలతో పాటు అన్నీ కార్యక్రమాలకు ప్రకటనలకు సంప్రదించండి.

మా మెయిల్ ఐడి : janaswaramnews@gmail.com

మొబైల్ నెంబర్ : 9642067900

సంపుటి : 1 సంచిక : 144 ఎడిటర్ : నరేష్ సాకే వార సంచిక : ( 30 - 04 - 2023 ) పేజీలు : 9

## మోదీ 'మన్ కీ బాత్'కి మనస్ఫూర్తిగా శుభాకాంక్షలు




న్యూస్ ( జనస్వరం ) : ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గారు స్వయంగా నిర్వహిస్తోన్న 'మన్ కీ బాత్' కార్యక్రమం ఈ నెల 30వ తేదీతో 100 ఎపిసోడ్లు పూర్తవుతున్న శుభ సందర్భంలో వారికి శుభాభినందనలు తెలియజేస్తున్నానంటూ జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఒక ప్రకటన విడుదల చేశారు. దేశ ప్రధాని దేశవాసులతో రేడియో మాధ్యమం ద్వారా స్వయంగా ముచ్చటించే ఈ కార్యక్రమం శ్రోతలకు, తదుపరి టీవీ ప్రసారాల్లో చూసే వీక్షకులకు ఎంతో చేరువైంది. గణాంకాలు ఒకసారి పరిశీలిస్తే ఇప్పటివరకు ఈ కార్యక్రమాన్ని 100 కోట్ల మంది ప్రజలు ఒక్కసారైన రేడియోలో వినడమో, టీవీలో చూడటమో జరిగింది. ప్రతి నెల 23 కోట్ల మంది ఆదరిస్తున్నారని తెలిసి సంతోషం వేసింది. 2014 అక్టోబర్ 3న విజయదశమి నాడు ప్రారంభమైన ఈ కార్యక్రమం ప్రతి నెలా చివరి ఆదివారం నాడు నిరంతరాయంగా కొనసాగుతుండటం అద్భుతమైన విషయం. ప్రధాని మోదీ గారు ఈ కార్యక్రమంలో ప్రస్తావించే అంశాలు చాలా విభిన్నంగా ఉంటాయి. సామాన్యులు సాధించే విజయాలు, గొప్ప వ్యక్తులు, కళలు, చేతివృత్తులు, సేవా కార్యక్రమాలు, ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు... ఇలా అనేక అంశాలు ఈ కార్యక్రమాన్ని ప్రజలకు దగ్గర చేశాయి. దానికి తోడు మోదీగారి వాక్పటిమ, వివిధ అంశాలపై వారికున్న విశేష అనుభవం కూడా ఈ కార్యక్రమాన్ని ప్రజలకు మరింత దగ్గర చేసింది. ముఖ్యంగా ఈ కార్యక్రమం ప్రారంభ సందేశంలో "సేవా పరమో ధర్మః" అని మోదీ గారు పేర్కొనడం మనసులను హత్తుకునే విధంగా ఉంది. ఈ కార్యక్రమం నిరాటంకంగా కొనసాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ ఈ సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ గారికి, కార్యక్రమ నిర్వాహకులకు నా శుభాకాంక్షలు తెలియచేస్తున్నానని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు.

## పవన్ కళ్యాణ్, చంద్రబాబు భేటీ



న్యూస్ ( జనస్వరం ) : జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గారు తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు గారితో భేటీ అయ్యారు. ఈ సమావేశం హైదరాబాద్ లోని చంద్రబాబు నివాసంలో కొనసాగింది.



**జనసేన పీఏసీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ గారు భీమిలిలో క్రియాశీలక సభ్యుడి కుటుంబానికి రూ. 5 లక్షల బీమా చెక్కు పంపిణీ**

### ప్రియమైన జనసేన నాయకులు, వీర మహిళలు, జన సైనికులకు...

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి, ప్రజా శ్రేయస్సు కోసం మనం శ్రమిస్తున్న తరుణంలో మన దృష్టి మళ్లించడానికి, మన భావజాలాన్ని కలుషితం చేయడానికి కొన్ని శక్తులు నిరంతరం పని చేస్తున్నాయి. వాటిని అర్థం చేసుకుని పార్టీ నాయకులు, శ్రేణులు ముందుకు వెళ్ళవలసి ఉంది. మనకు సానుకూలంగా ఉన్న రాజకీయ పక్షాలు, నాయకులకు మన పార్టీ పట్ల ఉన్న సానుకూల దృక్పథాన్ని దెబ్బ తీసే కల్పిత సమాచారాన్ని మన శ్రేణులకు చేర్చే కుట్రలకు పాల్పడుతున్నట్లు మన వద్ద విశ్వసనీయ సమాచారం ఉంది. అందువల్ల పార్టీలోని ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి. తీవ్రమైన ప్రతి విమర్శలు, తీవ్రమైన ఆర్థిక నేరాల గురించి మాట్లాడవలసి వచ్చినప్పుడు ముందుగా పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ దృష్టికి తీసుకువెళ్ళండి. వారి సూచనలు, సలహా మేరకు మీరు మాట్లాడండి. పార్టీలోని నాయకులు, వీర మహిళలు, జన సైనికులు మాట్లాడే ప్రతి మాట పార్టీపై ప్రభావం చూపుతుంది. కనుక సదా అప్రమత్తంగా ఉండాలి. మాట్లాడే ముందు వాస్తవాలు నిర్ధారించుకోవాలి. స్థాయి, తీవ్రత హద్దులు దాటినట్లు సభ్య సమాజం భావించని విధంగా మన మాటలు ఉండాలి. ఒక వ్యక్తి గురించి మాట్లాడే సమయంలో అకారణంగా వారి కుటుంబ సభ్యుల పేర్లను ప్రస్తావించవద్దు. ఆధారాలు లేకుండా నేరారోపణలు చేయకండి. అది పార్టీకి, సమాజానికి కూడా హితం కాదు. నన్ను విమర్శించే వారికీ, వ్యక్తిగతంగా దూషించే వారికి బదులు చెప్పే సమయంలో నేను చాలా అప్రమత్తంగా ఉంటానన్న సంగతి మీ అందరికీ తెలిసిందే. ప్రతి అక్షరాన్ని, ప్రతి మాటను బేరీజు వేసుకుంటూ హద్దులు దాటకుండానే కొంత తగ్గి బదులు చెబుతాను. ఎందుకంటే మన నుంచి వచ్చే ప్రతీ మాటకు అంత బలం ఉంటుంది. ఆ బలం అపసవ్యంగా మారకూడదు. నేనంటే ఇష్టంలేని వారికి కూడా శుభ సమయాలలో వారికి మంచి జరగాలని ఆకాంక్షిస్తూ ప్రకటన చేస్తుంటాను కదా! ఇలా చేయడం అంటే సమాజంలో సమతుల్యత, సృహుద్భావం నెలకొనాలనే.

ముఖ్యంగా ఈ విషయాలను మరిచిపోకండి....

1. సరైన ధ్రువపత్రాలు లేకుండా ఎవరిపైనా ఆర్థిక నేరారోపణలు చేయకండి.
2. కేవలం మీడియాలో వచ్చిందనో లేదా ఎవరో మాట్లాడారనో నిర్ధారణ కానీ అంశాల గురించి మాట్లాడకండి.
3. పొత్తుల గురించి సామాజిక మాధ్యమాల్లో వచ్చే సమాచారం ఆధారంగా మాట్లాడకండి. ఈ విషయంలో మేలు చేసే నిర్ణయం నేనే స్వయంగా తీసుకుంటా.
4. మనతో సయోధ్యగా ఉన్న రాజకీయ పక్షాలలో చిన్న చితక నాయకులు మనపై ఏమైనా విమర్శలు చేస్తే ఆ విమర్శలు ఆ నాయకుని వ్యక్తిగతమైన విమర్శలుగా భావించండి. వాటిని ఆయా పార్టీలకు ఆపాదించవద్దు.

సదా మీ శ్రేయస్సును కాంక్షించే...
మీ... పవన్ కళ్యాణ్

## మత్స్యకార భరోసా వ్యవహారంలో ప్రభుత్వానివి తప్పుడు లెక్కలు



న్యూస్ ( జనస్వరం ) : మత్స్యకారుల సమస్యలపై కాకినాడ వేదికగా జనసేన పార్టీ నినదించింది. మత్స్యకార భరోసా లబ్దిదారుల ఎంపికలో జరుగుతున్న అవకతవకల్ని ప్రశ్నించింది. అర్హులైన లబ్దిదారులందరికీ వేట విరామ జీవన భృతి అందాలంటూ భారీ నిరసన కార్యక్రమం చేపట్టింది. లబ్ధిదారుల జాబితాపై రీ సర్వే చేయాలని, తుది జాబితా విడుదల తేదీని పొడిగించాలని పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. జనసేన పోరాటానికి మద్దతుగా తరలివచ్చిన వందలాది మంది మత్స్యకార సోదరులు మత్స్యకారులకు అండ జనసేన జెండా అంటూ నినదించారు. వేట విరామ సమయంలో ఇచ్చే మత్స్యకార భరోసా లబ్దిదారుల ఎంపికలో వైసీపీ ప్రభుత్వం పాల్పడుతున్న అవకతవకల్ని వ్యతిరేకిస్తూ జనసేన పార్టీ నిరసనకు దిగింది. వందలాది మంది మత్స్యకార సోదరులు, పార్టీ శ్రేణుల రాకతో జగన్నాథపురం ప్రాంతం మొత్తం ప్రభుత్వ వ్యతిరేక నినాదాలతో మారుమ్రోగింది. మత్స్యకారులకు జరుగుతున్న అన్యాయాలపై జనసేన నాయకులు ప్రభుత్వాన్ని నిలదీశారు. నిరసన నేపథ్యంలో జగన్నాథపురం రోడ్డు మొత్తం జనసేన జెండాలతో నిండిపోయింది. ( మిగతా 3 లో )

## జనసేన పాలనలో గంజాయిని నిర్మూలిస్తాం : నాగబాబు



న్యూస్ ( జనస్వరం ) : వైసీపీకి అవకాశం ఇస్తే ఆ గుట్ట నాదే, ఈ కొండ నాదే అని దొచుకుంటారని పవన్ కళ్యాణ్ గారు ఆనాడు చెప్పినట్టే ఈ రోజు వైసీపీ నాయకులు కనిపించే కొండలను, గుట్టలను తవ్వుతూ దోచుకుంటున్నారని, కనిపించిన విలువైన ఖాళీ స్థలం ఏది వదలకుండా ఖబ్జా చేస్తున్నారని జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి నాగబాబు గారు స్పష్టం చేశారు. గాజువాక నియోజకవర్గం జనసేన కార్యవర్గంతో నాగబాబు గారు గురువారం "వర్చువల్" సమావేశం ద్వారా మాట్లాడారు. గాజువాక నియోజకవర్గం బాధ్యులు కోన తాతారావ్ గారి నేతృత్వంలో నియోజకవర్గంలోని నాయకులు, వివిధ కమటీల సభ్యులు, క్రియాశీలక కార్యకర్తలు, జనసైనికులు, వీర మహిళలు నియోజకవర్గంలోని పలు సమస్యలను నాగబాబు గారికి వివరించారు. సుదీర్ఘకాలంగా పాతుకు పోయిన సమస్యలను నాగబాబు గారు దృష్టికి తీసుకు వచ్చారు. ఆయా సమస్యల గురించి నాగబాబు గారు మాట్లాడుతూ విశాఖ స్టీల్ ప్లాంట్ మొదలుకొని, భూ కబ్దాలు, డంపింగ్ యార్డ్ ( మిగతా 3 లో )

## ఎడిటోరియల్

# కాటేస్తున్న కాలుష్యం - కానరాని కారుణ్యం

***యురేనియం సమస్యపై ప్రభుత్వం మొద్దునిద్ర**
*** ప్రజల్లో పెరుగుతున్న అనారోగ్యాలు**
***నివారణకు పూనుకోని నిర్లక్ష్యం**
*** మానవ హక్కులను పట్టించుకోని దారుణం**
*** శాస్త్రవేత్తల సూచనలూ బేఖాతరు**

శరీరంపై దద్దుర్లు... దురదలు... కీళ్ల నొప్పులు... కిడ్నీ సమస్యలు... గర్భకోశ వ్యాధులు... క్యాన్సర్ భయాలు... చర్మవ్యాధులు... ఇవన్నీ సాధారణ ఆరోగ్య సమస్యలైతే చెప్పుకోవాల్సిన పనే లేదు! కానీ... ఇవన్నీ ఒకే ప్రాంతంలో ప్రజలను వేధిస్తున్న అసాధారణ అనారోగ్య పరిణామాలు! ఏళ్ల తరబడి ప్రజలు బాధపడుతున్నా పట్టించుకోని ప్రభుత్వం నిర్లక్ష్యానికి ఆనవాళ్లు!!

జనం ఆవేదనతో ఉద్యమాలు చేపడుతున్నా...
శాస్త్రవేత్తలు ఆందోళనతో హెచ్చరికలు చేస్తున్నా...
పర్యావరణ సమస్యలు నానాటికీ పెచ్చరిల్లుతున్నా...
ఏమాత్రం చలించని వైకాపా సర్కారు మొద్దు నిద్రకు గీటురాళ్లు!!!

ప్రజల అనారోగ్యం కానీ, నిపుణుల ఆవేదన కానీ అర్థం కావాలంటే ముందుగా ఓ పెను సమస్యను అర్థం చేసుకోవాలి! అదే... యురేనియం!


భూమిలో దొరికే ఈ అరుదైన, అసాధారణమైన రసాయనిక మూలకం ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం వైఎస్ఆర్ జిల్లాలో పలు గ్రామాల ప్రజలను భయాందోళనలకు గురిచేస్తోంది. యురేనియంను వెలికి తీసి, శుద్ధి చేసే ప్రక్రియలో వెలువడే కాలుష్యమే ఇందుకు కారణం.

ఇక్కడ వేముల మండలం తుమ్మలపల్లి గ్రామంలో నెలకొన్న 'యురేనియం శుద్ధి కర్మాగారం' ద్వారా వెలువడుతున్న రసాయనిక వ్యర్థాలు, ఈ చుట్టు పక్కల అనేక గ్రామాల్లోని భూగర్భ జలాలను కలుషితం చేయడం ప్రధాన సమస్యగా మారింది. అలా కలుషితమైన జలాలను వాడడం వల్ల వేలాది మంది ప్రజల్లో అనేక రకాలైన వ్యాధులు ప్రబలుతున్నాయి. సాగునీరు కూడా పాడవడం వల్ల అనేక వేల ఎకరాల్లోని పంటలు నాశనం అవుతున్నాయి. ఓ పక్క పర్యావరణ నిపుణులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరో పక్క శాస్త్రవేత్తలు హెచ్చరికలు చేస్తున్నారు. ఇంకో పక్క సామాన్య ప్రజలు అనారోగ్యాలతో సతమతమవుతున్నారు. అయినా నాలుగేళ్లుగా అధికారం చెలాయిస్తున్న జగన్ సర్కారు మాత్రం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తోంది. పైగా ఇన్ని సమస్యలు ఎదుర్కొంటున్న ప్రజలు దశాబ్దాల తరబడి వైఎస్ కుటుంబీకులకే మద్దతునిస్తున్నా కూడా వారి పట్ల ప్రభుత్వం కారుణ్యం చూపించకపోవడం విచిత్రం. అన్నింటినీ మించి ఇది ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి సొంత నియోజకవర్గం. అయినా ఇక్కడి ప్రధాన సమస్యపట్ల అంతులేని ఉదాసీనతే ఎదురవుతోంది.

### * దేశంలోనే అతి పెద్దది...

పులివెందుల నియోజకవర్గంలో, వైఎస్ఆర్ జిల్లా ప్రాంతంలో భూగర్భంలో విస్తరించి ఉన్న యురేనియం నిల్వలు దేశంలోనే అత్యధికం. నిజానికి ప్రపంచ వ్యాప్తంగా ఎక్కువగా యురేనియం నిల్వలున్న ప్రాంతాల్లోనే ఇదొకటి అనే అంచనాలు కూడా ఉన్నాయి. ఈ ప్రాంతంలో ఏకంగా మూడు లక్షల టన్నుల యురేనియం ఉందని అంచనా. అందువల్లనే ఇక్కడి యురేనియాన్ని వెలికి తీసి, దాన్ని శుద్ధి చేసి దేశ అవసరాలకు వాడాలనే ఉద్దేశంతో తుమ్మలపల్లిలో యురేనియం శుద్ధి కర్మాగారాన్ని ఏర్పాటు చేశారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో 2007లో ఈ కర్మాగారానికి శంకుస్థాపన జరిగింది. యురేనియం కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సంస్థ (యూసీఐఎల్) దీని తొలి దశ ప్రాజెక్టును 2012లో ప్రారంభించింది. ఇక్కడ నుంచి పూర్తి స్థాయిలో రోజుకు కనీసం 6000 టన్నుల యురేనియంను వెలికి తీయవచ్చనే అంచనాలు ఉన్నాయి. ఇలా ముందు ముందు ఏటా 9 లక్షల టన్నుల యురేనియంను వెలికి తీయవచ్చని యూసీఐఎల్ అంచనా వేస్తోంది. యురేనియం నుంచి సోడియం డై యురేనేట్, సోడియం సల్ఫేటులను ఉత్పత్తి చేయవచ్చు.

అయితే యురేనియంను వెలికి తీసి శుద్ధి చేసే ప్రక్రియలో ఎన్నో వ్యర్థాలు వెలికి వస్తాయి. అవన్నీ ఓ ప్రవాహంలాగా మారుతాయి. ఆ వ్యర్థాలను ఒక చోటకు చేరుస్తారు. ఓ పెద్ద చెరువులాగానో, జలాశయంలాగానో మారే దీన్ని టెయిలింగ్ పాండ్స్ అంటారు. ఇలా ఒక చోటకు చేరుకునే వ్యర్థ రసాయనాలు భూమిలోకి ఇంకకుండా చూసుకోవలసిన బాధ్యత కర్మాగారం వారిదే. ఈ విషయంలో ఏమాత్రం నిర్లక్ష్యం వహించినా ఆ వ్యర్థాలు భూమి లోపలి పొరల్లోకి ఇంకిపోవడంతో ఆ చుట్టు పక్కల ఉండే



కలుషిత మవుతాయి. ఫలితంగా ఆ నీటిని తాగునీటిగా వాడే ప్రజలకు రకరకాల రోగాలు చుట్టుకుంటాయి. ఆ నీటిని సాగు అవసరాలకు ఉపయోగిస్తే పంటలు పాడవుతాయి. తుమ్మలపల్లి చుట్టు ప్రక్కల గ్రామాల్లో ప్రస్తుతం జరుగుతున్నది ఇదే. నిజానికి టెయిలింగ్ పాండ్స్ లోకి చేరే వ్యర్థ జలాలు భూమి లోపలికి ఇంకకుండా వాటి అడుగున 250 మైక్రాన్ల పాలిథిన్ లేయర్‌ను ఏర్పాటు చేయాలి. వ్యర్థ జలాలు ఏ విధంగానూ బయటకు పోకుండా, భూమిలోకి ఇంకకుండా చూసుకోవడంతో పాటు, వాటిని మరికొన్ని రసాయనాలను కలపడం ద్వారా నిర్వీర్యం చేయాల్సి ఉంటుంది. అయితే ఈ రక్షణ చర్యలు సక్రమంగా జరగకపోవడంతో తుమ్మలపల్లి సహా ఆ చుట్టు పక్కల గ్రామాలైన మబ్బుచింతలపల్లి, కన్నంపల్లి, రాజకుంటపల్లి, భూమాయిగిరిపల్లి, వి.కోటలాంటి అనేక గ్రామాల్లో నూతులు, బోర్లులాంటి జలాశయాలలోని నీరు కలుషితమవుతోంది. అటామిక్ ఎనర్జీ రెగ్యులేటరీ బోర్డు వారి సూచనల ప్రకారం నీటిలో యురేనియం అవశేషాలు 60 పీపీబీ (పార్ట్స్ పెర్ బిలియన్)కి మించి ఉండకూడదు. కానీ తుమ్మలపల్లి చుట్టు పక్కల గ్రామాల్లో వేర్వేరు చోట్ల తీసి పరీక్షించిన జలాల్లో ఇది 690 నుంచి 4000 పీపీబీ వరకు ఉండడం అత్యంత ఆందోళనకరంగా కనిపిస్తోంది. అలాగే యురేనియం కాలుష్యాల నుంచి కాపర్, క్రోమియం, నికెల్ లాంటి మరికొన్ని భార లోహాల అవశేషాలు కూడా ఈ ప్రాంతాలలోని భూగర్భజలాల్లో కనిపించడం ఆందోళనకు గురి చేస్తోంది. ఈ విషయంలో కేంద్ర అటవీ, పర్యావరణ మంత్రిత్వ శాఖ మార్గదర్శకత్వాలు, కాలుష్య నివారణ మండలి సూచనలు కూడా చాలా స్పష్టంగా ఉన్నాయి. అలాగే మానవ హక్కుల పరిరక్షణ సమితి సైతం ఈ ప్రాంతాల్లో పెరిగిపోతున్న కాలుష్యం పట్ల తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తోంది. అంతేకాదు, ఈ కాలుష్యం ప్రభావం ఇప్పటితో తీరదని, ఇప్పుడు నివారణ చర్యలు తీసుకోకపోతే కొన్ని వందల ఏళ్ల పాటు భావితరాల ప్రజలు సైతం బాధలు పడాల్సి వస్తుందని పర్యావరణ నిపుణులు, శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు.

ఇన్ని ఆరోగ్య సమస్యలు, అభ్యంతరాలు ఉన్నప్పుడు బాధ్యత కలిగిన ఏ ప్రభుత్వమైనా ఏం చేయాలి? వెంటనే కాలుష్యం తీవ్రతను అంచనా వేసి, దాని నివారణకు చర్యలు తీసుకోవాలి. అధికార యంత్రాంగం, ప్రభుత్వ యంత్రాంగం కలిసి యురేనియం శుద్ధి కర్మాగారం తీసుకుంటున్న భద్రతా చర్యలను సమీక్షించాలి. లోపాలు కనిపిస్తే తగిన చర్యలు తీసుకుని, అవసరమైతే కేంద్ర ప్రభుత్వం దృష్టికీ తీసుకువచ్చి కాలుష్య నివారణ చర్యలు చేపట్టాలి. అలాగే రోగాలతో బాధ పడుతున్న ప్రజలకు భరోసా కల్పించి, సమస్యపై అవగాహన చర్యలు తీసుకోవాలి. కానీ వీటన్నింటినీ వైకాపా ప్రభుత్వం పాటించిన దాఖలాలు దాదాపు లేనట్టే చెప్పుకోవాలి.

### * ఇంతకీ యురేనియం దేనికి అవసరం?

యురేనియం అవసరం ఎక్కువగా అణువిద్యుత్ ఉత్పత్తిలోను, వైద్య చికిత్స విధానాలు, బాంబుల తయారీలో ఉపయోగపడుతుంది. ధార్మిక శక్తి అధికంగా ఉండే అరుదైన ఈ రసాయనిక మూలకం భూగర్భంలో ఉన్నంత వరకు దాని ప్రభావం అంతగా ఉండదు. దీనిలోని ధార్మిక శక్తి కారణంగా ఇది నిరంతరంగా ఆల్ఫా, బీటా, గామా కిరణాలను వెలువరిస్తూ ఉంటుంది. అందుకనే భూమిలో దీని ఉనికిని కొన్ని సాంకేతిక పరికరాల ద్వారా కనుగొనవచ్చు. యురేనియం ఐసోటోప్ ల లోని రెండు అణువులను విడదీస్తే విపరీతమైన శక్తి వెలువడుతుంది. ఈ శక్తిని బాంబుల తయారీతో పాటు అణు విద్యుత్ ఉత్పత్తికి కూడా వాడతారు. మొత్తం మనకు తెలిసిన మూలకాలన్నింటిలోకీ కేవలం యురేనియం ద్వారానే అణువిద్యుత్ ను విస్తారంగా ఉత్పత్తి చేసే అవకాశం ఉంది. ఉదాహరణకు 10 లక్షల కిలోల బొగ్గును మండిస్తే ఎంత విద్యుత్ వస్తుందో, కేవలం అరకిలో యురేనియం ద్వారా అంతే విద్యుత్ వస్తుందంటేనే ఇదెంత అరుదైన మూలకమో అర్థం అవుతుంది. ఒక టన్ను యురేనియం ద్వారా దాదాపు 4 కోట్ల కిలోవాట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేయవచ్చు. ఇది 16 వేల టన్నుల బొగ్గు, 8 వేల బ్యారెళ్ల ముడి చమురు ద్వారా వచ్చే విద్యుత్‌కు సమానం.

ఇంతటి ప్రాముఖ్యత ఉన్న యురేనియం మన దేశంలో మేఘాలయ, అస్సాం, నాగాలాండ్, జార్ఖండ్, మధ్య ప్రదేశ్, కర్నాటక, బీహార్, ఒడిస్సాలాంటి రాష్ట్రాలలో కూడా లభ్యమవుతోంది. మన దేశంలో మొత్తం 7 అణు విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలకు వీటి ద్వారానే యురేనియం సరఫరా అవుతుంది. ఈ విద్యుత్ కేంద్రాలలో 22 న్యూక్లియర్ రియాక్టర్లు ఉన్నాయి. అంతర్జాతీయ అణు ఒప్పందం ప్రకారం 300 కిలోల యురేనియం కన్నా అధికంగా ఏ దేశం కూడా దిగుమతి చేసుకోకూడదు. అందుకనే దేశీయ వనరులకు ప్రాధాన్యం పెరిగింది. దేశ రక్షణ కోసం బాంబుల తయారీ, దేశ అవసరాలకు అనుగుణంగా విద్యుదుత్పత్తిలకు యురేనియం చాలా అవసరం. ఈ నేపథ్యంలో యూసీఐఎల్ దేశవ్యాప్తంగా దాదాపు 13 చోట్ల యురేనియం వెలికితీత, శుద్ధి కర్మాగారాలను నెలకొల్పింది. ఆ ప్రయత్నాల్లో భాగంగానే తుమ్మలపల్లి ప్రాంతంలో దాదాపు 2400 ఎకరాల విస్తీర్ణంలో యురేనియం నిల్వలను వెలికి తీయాలని, ఇందుకోసం దాదాపు 148 ఎకరాల విస్తీర్ణంలో టెయిలింగ్ పాండ్స్ ఏర్పాటు చేయాలని ప్రయత్నిస్తోంది. ఇంతవరకు మన దేశం కేవలం 3 శాతానికి పైగా అణువిద్యుత్‌ను ఉత్పత్తి చేస్తుండగా, తుమ్మలపల్లి యురేనియం నిల్వల కారణంగా దీన్ని దాదాపు 30 శాతానికి పైగా పెంచవచ్చునే అంచనాలు ఉన్నాయి. ఈ రీత్యా తుమ్మలపల్లి విపరీతమైన ప్రాధాన్యతను సంతరించుకుంది.

### * మరి ప్రజల మాటేమిటి?

దేశ రక్షణకు, అవసరాలకు, ఆర్థిక పరిపుష్టికి కూడా దోహదపడే యురేనియంను వెలికి తీయడం ఎంత ముఖ్యమో, తద్వారా వెలువడే కాలుష్యాలను నివారించి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడడం కూడా అంతే అవసరం. అయితే ఈ విషయాన్నే వైకాపా ప్రభుత్వం పట్టించుకోకపోవడం పర్యావరణ, సామాజిక నిపుణులను ఆవేదనకు గురి చేస్తోంది. ఇప్పటికే అనేక చోట్ల రైతులు, ప్రజలు యురేనియం కాలుష్య సమస్యపై ఉద్యమించినా ప్రభుత్వంలో కదలిక లేకపోతోంది. ఏదో మొక్కుబడిగా ఓ కమిటీని నియమించడం, వాళ్ల ద్వారా జల నమూనాలను సేకరించడం, యురేనియం శుద్ధి కర్మాగారానికి నోటీసులు జారీ చేసి చేతులు దులుపుకోవడం తప్ప, పకడ్బందీ చర్యలు తీసుకున్న దాఖలాలు ఈ నాలుగేళ్లలో దాదాపు శూన్యమనే చెప్పాలి. ఉదాహరణకు కాలుష్యం ప్రభావం ఏ మేరకు ఉందో తెలుసుకోవాలంటే నీటి నమూనాలను సేకరించి పరీక్షించడం చాలా అవసరం. ఆ చర్యలు కూడా నామమాత్రంగానే సాగుతున్నాయనే ఆరోపణలు ఉన్నాయి. ఉదాహరణకు 2019లో దాదాపు 588 చోట్ల నుంచి జలవనరుల పరిశీలన జరపగా, 2022లో కేవలం 55 శాంపిల్స్ మాత్రమే సేకరించారని నిపుణులు ఆరోపిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఈ మధ్య మద్రాస్ ఐఐటీ నుంచి ఒక బృందం వచ్చి జరిపిన పరిశీలన కూడా వివాదాస్పదంగా మారింది. వాళ్లు నామమాత్రంగా పరిశీలన చేసి యురేనియం శుద్ధి కర్మాగారం ద్వారా భూగర్భ జలాలు కాలుష్యానికి గురవుతున్నాయనే విషయం నిర్ధరణ కాలేదంటూ నివేదికనివ్వడం అనేక విమర్శలకు దారి తీసింది. ఈ బృందం వాళ్లు సరైన రీతిలో జల నమూనాలను సేకరించలేదని, అలాగే టెయిలింగ్ పాండ్స్‌లో మైక్రాన్ లైనింగ్ ఉందో లేదో కూడా సరిగా గమనించలేకపోయారని పలువురు నిపుణులు, శాస్త్రవేత్తలు ఆరోపిస్తున్నారు. వీళ్లు ఇచ్చిన నివేదికను సైతం బహిర్గతం చేయలేదని మావన హక్కుల పరిరక్షణ సమితి ఆరోపిస్తోంది. ఈ బృందం భూగర్భ జలకాలుష్యంపై సమాచార సేకరణ కోసం మూడు పర్యవేక్షక బావులను తవ్వుతామని కోరితే యురేనియం కర్మాగారం నిరాకరించిందని, దాంతో వాళ్లు అశాస్త్రీయ పద్ధతులతో పరిశీలన జరిపి కర్మాగారానికి అనుకూలంగా నివేదిక ఇచ్చారని విమర్శిస్తోంది. అంతేకాదు నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్‌కు ఫిర్యాదు కూడా చేసింది. దేశంలోనే అతి పెద్దదైన తుమ్మల పల్లి యురేనియం కర్మాగారం చుట్టూ వ్యాపిస్తున్న కాలుష్యం ఆనవాళ్ల గురించి నిజాలతో కూడిన నివేదికను కూడా పంపింది.

మొత్తానికి యురేనియం కర్మాగారం చుట్టూ ఇంత వివాదం జరుగుతున్నా వైకాపా ప్రభుత్వం మాత్రం ఉదాసీనంగా, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది. నిజానికి ఈ నిర్లక్ష్యం, ఉదాసీనతలు... యురేనియం వల్ల ఉత్పన్నమవుతున్న కాలుష్యం కన్నా ప్రమాదకరమైనవి!

జనసేన పార్టీ మత్స్యకార వికాస విభాగం, తూర్పు గోదావరి జిల్లా విభాగం సంయుక్తంగా నిర్వహించిన ఈ నిరసన కార్యక్రమంలో పార్టీ పీఏసీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ గారు, ఉభయ గోదావరి, కృష్ణా, విశాఖ జిల్లాలకు చెందిన పార్టీ నాయకులు పాల్గొన్నారు. మత్స్యకారులకు జరుగుతున్న అన్యాయంపై మత్స్యశాఖ సహాయ సంచాలకులకి వినతిపత్రం ఇచ్చేందుకు తలపెట్టిన ఈ కార్యక్రమం జగన్నాథపురం  వెంకటేశ్వరస్వామి ఆలయం నుంచి పాదయాత్రగా ప్రారంభమయ్యింది. జనసేన పార్టీ నాయకులు, వందలాది మంది మత్స్యకారులు తరలిరాగా, ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ కెనాల్ రోడ్డులో ఏటిమొగ ప్రాంతంలోని మత్స్యశాఖ కార్యాలయం వరకు ఈ పాదయాత్ర సాగింది. తమ సమస్యల పరిష్కారం కోసం నిరసన తెలిపేందుకు వచ్చిన  మనోహర్ గారికి, పార్టీ నాయకులకు మత్స్యకార మహిళలు అడుగడుగునా హారతులు పట్టి ఆహ్వానం పలికారు. వేటకు వెళ్లే మత్స్యకారులు, బోట్ల యజమానలు, చేపలు అమ్ముకునే మత్స్యకార మహిళలు దారిపొడుగునా తమ సమస్యలు ఏకరువు పెడుతూ  మనోహర్ గారికి వినతిపత్రాలు అందచేశారు. ముఖ్యంగా లబ్దిదారుల ఎంపికలో సచివాలయాలను, వాలంటీర్లను అడ్డుపెట్టుకుని ప్రభుత్వం పాల్పడుతున్న అవకతవకలు, వేటకు వెళ్లే సమయంలో పడుతున్న ఇబ్బందులు, లబ్దిదారుల ఎంపిక వ్యవహారంలో బోటు యజమానులకు ఎదురవుతున్న సమస్యలు, డీజిల్ సబ్సిడీ తదితర అంశాలపై మనోహర్ గారికి వినతిపత్రాలు అందాయి. అర్హత ఉండి మత్స్యకార భరోసాకు ఎంపికకాని లబ్దిదారులు సైతం స్వయంగా మనోహర్ గారిని కలసి వినతిపత్రాలు సమర్పించారు. జనసేన పార్టీ ద్వారా మత్స్యశాఖ జె.డి.కి అందచేయాలని కోరారు. మధ్యలో ముస్లిం సోదరులు మత్స్యకారుల సమస్యలపై పోరాడేందుకు వచ్చిన  మనోహర్ గారికి పవిత్ర వస్త్రం కప్పి ఆహ్వానించారు.

### * డిమాండ్లతో ప్లకార్డుల ప్రదర్శన

అర్హులైన మత్స్సకారులందరికీ జీవనభృతి ఇవ్వాలి.. డీజిల్ సబ్సిడి వేటకు వెళ్లే మత్స్యకారులందరికీ వర్తింప చేయాలి.. మత్స్యకార గ్రామాలకు తాగునీటి వసతి కల్పించాలి.. బోట్లు, వలలు ఏర్పాటు చేసుకునేందుకు మత్స్యకారులందరికీ సబ్సిడీ రుణాలు అందచేయాలి.. తదితర డిమాండ్లను మత్స్యకార సోదరులు నిరసన ర్యాలీ ఆధ్యంతం ప్లకార్డుల రూపంలో ప్రదర్శించారు. జనసేన జెండా అందరికీ అండ అనే నినాదాన్ని మత్స్యకారులు పెద్ద ఎత్తున ఫ్లెక్సీల రూపంలో వేయించారు. వేట విరామ సమయంలో సాగుతున్న బోటు మరమ్మతులను మనోహర్ పరిశీలించారు. మత్స్యకారుల సమస్యలతో పాటు మరమ్మతులు చేస్తున్న వారి జీవనోపాధి, సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మత్స్యకారులకు జరుగుతున్న అన్యాయాలకు నిరసనగా ఏటిమొగలోని మత్స్యశాఖ జె.డి. కార్యాలయం ఎదుట కూర్చుని నిరసన తెలిపారు. అక్కడ ఏర్పాటు చేసిన సభలో మత్స్యకారుల సమస్యలపై జనసేన పార్టీ తరఫున గళం విప్పారు. ఈ సందర్భంగా పలువురు మత్స్యకార సోదరుల తరఫున పలువురు మత్స్యకార సంఘాల నాయకులు సమస్యలు చెప్పుకున్నారు.

### * కొంత మందికే భరోసా:  బొమ్మిడి నాయకర్

జనసేన పార్టీ మత్స్యకార వికాస విభాగం ఛైర్మన్  బొమ్మిడి నాయకర్ మాట్లాడుతూ “మత్స్యకార భరోసా వ్యవహారంలో ప్రభుత్వం తప్పుడు లెక్కలు చెబుతోంది. ప్రభుత్వ పథకాలు, కరెంటు బిల్లులు సాకుగా చూపి లబ్దిదారుల జాబితాలో కోత పెడుతున్నారు. ఏటా వేటకు వెళ్లే మత్స్యకారుల సంఖ్య పెరుగుతుంటే భరోసా ఇచ్చే లబ్దిదారుల సంఖ్య కూడా పెరగాలి.. చిత్రంగా ఈ ప్రభుత్వంలో మాత్రం ఏటా జాబితా కుచించుకుపోతోంది. వైఎస్సార్ బీమా పథకానికి కూడా ఈ ముఖ్యమంత్రి తూట్లు పొడిచారు. మత్స్యకారులకు మొదటి నుంచి అండగా నిలిచింది జనసేన పార్టీయే. వేట విరామ సమయంలో మత్స్యకార సోదరులకు ఇచ్చే రూ. 10 వేల భరోసా ఈ ప్రభుత్వం కొంత మందికే ఇస్తుంది. మెకనైజ్డ్ బోట్లు, వలల సబ్సిడీలు సైతం కొంత మందికే ఈ ప్రభుత్వం ఇస్తుంది. వేటకు వెళ్లి సముద్రంలో ప్రమాదవశాత్తు చనిపోతే వారికి వైఎస్సార్ బీమా పథకం కింద రూ. 10 లక్షల పరిహారం చెల్లిస్తానని పాదయాత్రలో హామీ ఇచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా ఏ ఒక్కరికీ పది లక్షలు ఇచ్చిన దాఖలాలు లేవు. కొన్ని గ్రామాల్లో మాత్రం రూ. 5 లక్షల పరిహారం ఇచ్చిచేతులు దులుపుకొన్నారు. మత్స్యకారుల సమస్యలపై మత్స్యకార సోదరులకు బాసటగా జనసేన పార్టీ ఈ రోజున పోరాటం చేస్తోంది.  పవన్ కళ్యాణ్ మొదటి నుంచి మత్స్యకారుల పక్షాన పోరాడుతూనే ఉన్నారు. పోరాట యాత్రను గంగపుత్రుల మధ్య గంగమ్మ తల్లి సాక్షిగా ప్రారంభించి మత్స్యకారుల మీద తనకున్న మమకారం చాటుకున్నారు. ఉప్పాడలో పారిశ్రామిక కాలుష్యం మత్స్యకారుల అవకాశాల్ని దెబ్బ తీస్తుంటే వారికి మద్దతుగా తీర ప్రాంతంలో సభ నిర్వహించి గళం వినిపించారు. మత్స్యకారుల పొట్టకొడుతున్న 217 జీవో రద్దు కోరుతూ నరసాపురం వేదికగా మత్స్యకార అభ్యున్నతి సభ నిర్వహించి లక్షలాది మందితో కలసి నిరసన తెలిపారు. ఈ రోజున మత్స్యశాఖ సహాయ సంచాలకుల వారికి వినతిపత్రం ఇచ్చేందుకు స్వయంగా పార్టీ పీఏసీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ వచ్చారు. కష్టం వచ్చిన ప్రతి సందర్భంలో మత్స్యకారులకు అండగా నిలచిన జనసేన పార్టీకి,  పవన్ కళ్యాణ్ గారికి మేమంతా రుణపడి ఉంటాం” అన్నారు.

### * ఫించన్ ఇచ్చి భరోసా కట్ అంటున్నారు: కంబాల దాసు

పిఠాపురం నియోజకవర్గానికి చెందిన మత్స్యకార సంఘాల నాయకులు కంబాల దాసు మాట్లాడుతూ “మత్స్యకారుల్ని పార్టీలు ఓట్లు, రాజకీయాలకు వాడుకుంటున్నారు. మత్స్యకారుల మీద నిజమైన మమకారం కలిగిన నాయకుడు  పవన్ కళ్యాణ్ గారు మాత్రమే. మత్స్యకారులకు ద్రోహం చేస్తూ ఈ ప్రభుత్వం విడుదల చేసిన జీవో 217ని బహిరంగంగా చించి మాకు అండగా ఉంటానన్న భరోసా ఇచ్చారు. ఫించన్ ఇచ్చి మత్స్యకార భరోసా కట్ అంటున్నారు. డీజిల్ ధర రెట్టింపు పెరిగినా అదే రూ. 9 సబ్సిడి ఇస్తున్నారు. తీర ప్రాంత గ్రామాలు సముద్రపు ఆటుపోట్లకు తీవ్రంగా కోతకు గురవుతున్నాయి. పాదయాత్రలో ముఖ్యమంత్రి కాకినాడ నుంచి అంతర్వేది వరకు రక్షణ గోడ నిర్మిస్తామని హామీ ఇచ్చారు. ఆ హామీ ఏమయ్యిందో తెలియద”న్నారు. మరో మత్స్యకార నాయకుడు  అమర్ మాట్లాడుతూ “300 యూనిట్లు దాటి కరెంటు బిల్లు వస్తే రూ. 10వేల భరోసాకి అర్హత లేదంటున్నారు. 2005లో వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో మత్స్యకారులంతా నిరసన తెలిపితే జెట్టీలు ఏర్పాటు చేయడంతో పాటు చేపలు ఎండబెట్టుకునేందుకు ఫ్లాట్ ఫామ్ ఏర్పాటు చేస్తామని చెప్పి శిలా ఫలకాలు వేశారు. ఇప్పుడు ఆయన కొడుకు  జగన్ రెడ్డి ఏకంగా ఆ ప్రాంతాన్ని ఖాళీ చేసి పొమ్మంటున్నారు. టీడీపీ హయాంలోనే 7 బెర్తులు విస్తరణ పేరిట రాత్రికి రాత్రి మా గ్రామాల్లో ఇళ్లన్నీ తగులబెట్టించేశారు. మేము పట్టే మత్స్య సంపద ఇదే కుంబాభిషేకం రేవు నుంచి దేశ విదేశాలకు కోట్లాది రూపాయిల సరకు ఎగుమతి అవుతోంది. ఇవన్నీ వారికి అవసరం లేదు. వారి స్వార్ధ ప్రయోజనాల కోసం మత్స్యకారులందర్నీ ఖాళీ చేసేయమంటున్నారు. కలెక్టర్, మైరేన్ బోర్డులకు వినతిపత్రాలు ఇచ్చాం. ప్రభుత్వం మొండి వైఖరితో ముందుకు వెళ్తోంది, మత్స్యకారుల్ని మోసం చేస్తోంది. మత్స్యకారుల్ని కాపాడే జెండా జనసేన జెండా మాత్రమేనన్న నమ్మకం మా అందరికీ వచ్చేసింద”న్నారు. కాకినాడకు చెందిన మత్స్యకారుడు మడ్డు విజయ్ మాట్లాడుతూ “తీర ప్రాంతం నుంచి మత్స్యకారుల్ని ఖాళీ చేయించే హక్కు ఎవరికీ లేదని పోరాటం చేసిన ఏకైక పార్టీ జనసేన మాత్రమేన”న్నారు.

( మొదటి పేజీ తరువాయి )

నిరుద్యోగం తదితర సమస్యలు వైసీపీ పాలనలో పేట్రేగి పోతున్నాయని అన్నారు.గంజాయి సాగు, రవాణా అడ్డూ అదుపు లేకుండా పోతోందని పేర్కొన్నారు. భవిష్యత్తు తరాల కోసం  పవన్ కళ్యాణ్‌గారిని గెలిపించుకోవాల్సిన అవసరం ఉన్నదని అన్నారు. గతంలో విశాఖ జిల్లా అంటే ఏ సమస్యా లేని ప్రశాంత అని అందరం అనుకునే వాళ్ళమని, ఇప్పుడు విశాఖ అంటే దోపిడీలు, ఘర్షణలు, కబ్జాలకు కేరాఫ్ చేసిన ఘనత వైసీపీ సొంతం చేసుకున్నట్లు చెప్పారు. రానున్న ఎన్నికల్లో జనసేన గెలుపు తథ్యమనే భావం రాష్ట్రమంతటా, జనసేన పాలనలో గంజాయిని నిర్మూలిస్తామని అన్నారు. జనసేన ప్రభుత్వం ఏర్పడిన తతవాత ప్రజా ప్రయోజన పాలన అందించేందుకు ఉపయోగపడే అంశాలను అడిగి తెలుసుకున్నారు.




## నాలేస్వరం

రాష్ట్రానికి జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టు ఎప్పుడు పూర్తవుతుందో కూడా చెప్పలేని అసమర్ధ మంత్రి సంబంధిత శాఖను గాలికి వదిలేసి, అవాకులు చెవాకులు పెలేందుకు మాత్రం ముందు వరుసలో ఉంటారు. అధికారంలోకి వచ్చిన వారం రోజుల్లో సిపిఎస్ రద్దు చేస్తామని చెప్పి మాట తప్పిన వైనం. సినిమా టికెట్లు సామాన్యులకు అందుబాటులో ఉండడం కోసమే రేట్లు తగ్గిస్తున్నామని చెప్పి తిరుమలలో గదులను సామాన్యులకు అందనంత దూరం చేసిన పొంతనలేనితనం.

ప్రతి సంవత్సరం జనవరి ఒకటవ తారీఖున నిరుద్యోగులకు వరంగా జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తానని చెప్పి ఆ ఊసే ఎత్తని మడమ తిప్పేతనం.  మద్యపానం నిషేధించడమే లక్ష్యంగా మద్యం రేట్లు పెంచుతున్నామని చెప్పి ఇప్పుడు ఆ మద్యమే ముఖ్య ఆదాయ వనరుగా మారింది అనేది జగమెరిగిన సత్యం. అన్నపూర్ణగా ప్రసిద్ధి చెందిన రాష్ట్రంలో వ్యవసాయ రంగాన్ని నిర్లక్ష్యం చేసి, కౌలు రైతులను, వారి ఆత్మహత్యలను పట్టించుకోని మోసపూరిత ప్రభుత్వం. రాయి, రప్పా, మన్ను, మిన్ను కాదేదీ దోపిడీకి అనర్హం. అభివృద్ధికి పాలసీలు చేయరు దోచుకునే దారుల కోసం పాలసీలు రూపొందించడం. మౌలిక సదుపాయాల కల్పన లేదు దారి తెన్ను లేదు అన్నట్లు రోడ్లన్నీ గుంతల మయం. ఆఖరికి చెత్త మీద కూడా పన్ను వసూలు చేస్తున్న చెత్త ప్రభుత్వం. విద్యుత్తు సంస్థల కు చెల్లించాల్సిన బకాయిలు టాప్ అప్ చార్జీల పేరిట, వసూలు చేస్తూ, విద్యుత్ ఛార్జీలు భారీగా పెంచిన సామాన్యులకు భారం పెంచడం. నూతన విద్యా విధానం అంటూ పేదలకు అందుబాటులో ప్రభుత్వ పాఠశాలలు లేకుండా మూసి వేసి, విద్యార్థులను ఇబ్బంది పెట్టడం తప్ప చేసిన మంచి ఏముంది? ఫీజు రీ ఎంబర్స్మెంట్ లేదు, విదేశీ విద్యా స్కీముకి పేరు మార్చి ప్రచార ఆర్భాటమే కానీ నిధులు మంజూరు ఉండదు.

ప్రకృతి వనరులను సర్వ నాశనం కొండలు పిండి చేస్తూ, అడవులను నరికేస్తూ, మడ అడవులు ధ్వంసం కోర్టు చేత తిట్లు తినటం, రిషి కొండను తొలిచి విధ్వంసం కప్పి పుచ్చుకునేందుకు గ్రీన్ పరిచేంత అవివేకం పరిశ్రమలలో కాలుష్య నివారణలు చర్యలు లేవు, ప్రమాద నివారణ , పరిశ్రమల కు స్థితిగతులకు సమీక్షించుకునే ఆడిట్ లేదు. గ్రామ పంచాయతీల నిధులు, ఎస్సి, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు మళ్లించి నవరత్నాల పేరిట మోసం చేయటం. స్కూల్స్, ప్రభుత్వ భవనాలకు, జాతీయ జెండా, జాతిపిత విగ్రహాలకు పార్టీ రంగులు వేసి న్యాయస్థానం మొట్టికాయలు వేస్తే మార్చటం ప్రజాధనం దుర్వినియోగం తప్ప ఒరిగింది ఏమి లేదు. దిక్కు, దశ లేని దిశ చట్టం, కేంద్రం రెండుసార్లు తిప్పి పంపినా, ఆమోదం లేకపోయినా రాష్ట్ర ప్రభుత్వం దాన్నే చట్టంగా ప్రచారం.

మహిళపై అత్యాచారాలు, అఘాయిత్యాల కేసుల్లో ఏపీ మొదటి 10 స్థానాల్లో ఉన్నా నిమ్మకు నీరెత్తినట్లు మౌనంగా ఉన్న ప్రభుత్వం. “గన్ కంటే ముందు జగన్ వస్తాడని” ప్రగల్భాలు అత్యాచారాలపై ప్రశ్నిస్తే తల్లిదండ్రుల పెంపకం ప్రస్తావించే మహిళ మంత్రులు. రక్షణకలిపించని అధికారం, భాదితులకు న్యాయం చేయని చట్టం చేసి ప్రచారం తప్ప పైసా ఉపయోగం లేదు.

సొంత ఇంటి కల కన్న ప్రజలకు కడకండ్లు ఈ జగనన్న ఇళ్లు. స్థలం సేకరించటం, స్థలం కేటాయించటం, నిర్మాణానికి నిబంధనలు, నిర్మించాలని ఒత్తిడులు లోప భూయిష్ట విధానాలు వెరసి జనన్న ఇళ్లు పేదలకు కన్నీళ్లుగా మారిపోయింది. ఇక అప్పులు చేయటంలో కనిపించే అభివృది గ్రాఫ్ రాష్ట్రాన్ని అభివృద్ధి చేయటం లో కనిపించదు. ఏడాదిలో చేయాల్సిన అప్పును ఆరు నెలల్లో చేసేసి. వచ్చే ఆరు నెలలు అదనపు అప్పుల కోసం కేంద్రాన్ని అడగటమో, ఆస్తులు అమ్మటమో తాకట్టు పెట్టటమో చేయాలి.

ఇదేమిటి అని ప్రశ్నిస్తే వ్యక్తిగత దూషణలు చేస్తారు తప్ప సరైన సమాధానం చెప్పలేని సమర్ధ ప్రభుత్వం, ప్రభుత్వం లో పదవులు అనుభవిస్తున్న మంత్రులు. చేసిన అభివృద్ధి ఉంటే చెప్పగలరు చేయని, అడ్రెస్ లేని పనిని చెప్పలేక ఈ పాట్లు, అధిష్టానం మెప్పుకోసం చేసే సర్కస్ ఫీట్లు. ఈ లాంటి దుస్థితిలోకి వెళ్లిపోయిన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాన్ని దేవుడే కాపాడాలి.

## వైసీపీ వైఫల్యాలను ఎండగడుతున్న మీడియాను తొక్కేస్తున్న జగన్ రెడ్డి




**విజయవాడ ( జనస్వరం )** : జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, విజయవాడ నగర అధ్యక్షులు మరియు పశ్చిమ నియోజకవర్గ ఇన్చార్జి పోతిన వెంకట మహేష్ తన కార్యాలయం నుంచి విడుదల చేసిన వీడియోలో మాట్లాడుతూ ఆరు దశాబ్దాలుగా ప్రజలతో మమేకమై, విలువలతో కూడినటువంటి జీవితం గడిపినటువంటి రామోజీ రావు గారిని కావాలనే వైసిపి ప్రభుత్వం మరియు జగన్మోహన్ రెడ్డి గారు అక్కసుతో రామోజీరావు గారిని ఇబ్బందులుకు గురిచేయాలనే ఒక దుర్మార్గపు ఆలోచనతో, కుట్రతో మార్గదర్శి మీద సిఐడి విభాగం చేత కావాలనే రైడులు చేయించి ప్రజల మధ్య ఏదో జరుగుతుందనే గందరగోళం సృష్టించే ప్రయత్నం చేస్తున్నారని, ఈనాడు పత్రిక ప్రజలను చైతన్యపరిచి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు చేసే అక్రమాలను అవినీతిని, పాలనలో లోపాల్ని ప్రజలకు తెలియజేయడమే ఈనాడు పత్రిక చేసిన తప్పా అని, అవినీతి చేస్తే కళ్ళు మూసుకుని ఉండాల అని? ఇష్టానుసారం మట్టి దోచేస్తూ ఉన్నా, ఈ రాష్ట్రాన్ని ప్రభుత్వ ఆస్తులను ఇష్టానుసారం అమ్మేస్తూ ఉంటే చూస్తూ ఉండాలఅని, ప్రజలకి సంక్షేమ పథకాల పేరుతో లక్షల కోట్లు అప్పులు చేసిన మాట వాస్తవం కాదాఅని, పోలవరం కి 10శాతం పనులు కూడా పూర్తికాక పోవడం వాస్తవం కాదాఅని, పులిచింతల ద్యాంకి ఇంతవరకు ఒక గేటు కూడా బిగించలేకపోవడం నిజం కాదాఅని, ఇలాంటి అనేక విషయాలు ప్రజలకు తెలియపరచి వాళ్ళని చైతన్య పరిచి సీఎం జగన్మోహన్ రెడ్డి గారి పాలనలో అక్రమాలను అవినీతిని బయటపెట్టారని రామోజీరావు గారు లాంటి వ్యక్తిని మీరు అనగదొక్కాలనే ప్రయత్నంలో మీరెప్పటికీ సఫలీకృతం కారని, ప్రజల్లో గాని కోర్టుల్లో గాని వారికి ఎప్పటికీ కూడా మంచే జరుగుతుందని, ఈనాడు పత్రిక ప్రజల కోసం ప్రజాస్వామ్యం కోసం ప్రజల విలువలు కోసం నిలబడిన పత్రిక అని ప్రజలందరూ కూడా విశ్వసిస్తున్నారని, వైసీపీ యొక్క వైఫల్యాలను ఎత్తిచూపుతున్నందుకే మీరు కావాలనే ఇటువంటి దుర్మార్గపు చర్యలకు పాల్పడుతున్నారని ఇటువంటి చర్యలు నిలుపుదల చేయకపోతే ప్రజలు మిమ్మల్ని మరింత అసహ్యించుకుంటారని రామోజీరావు గారు లాంటి మంచి వ్యక్తిని ఇబ్బందులకు గురి చేస్తే మీ పతనాన్ని మీరే కొని తెచ్చుకున్నట్టే అని హెచ్చరించారు.

## వర్షంలో దెబ్బతిన్న కుటుంబానికి నిత్యావసర సరుకులు పంపిణీ



**చిత్తూరు ( జనస్వరం )** : గంగాధర్ నెల్లూరు నియోజకవర్గం, వెదురుకుప్పం మండలం, తిరుమలయ్య పల్లి గ్రామపంచాయతీ, మొరవలో ఆదివారం కురిసిన వర్షానికి గోపాలయ్య ఇంటి రేకులు పడిపోయి, ఇబ్బంది పడ్డ కుటుంబాన్ని నియోజకవర్గ జనసేన పార్టీ డాక్టర్ యుగంధర్ పొన్న పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటు బ్యాంకు రాజకీయం కన్నా ఔదార్యం మిన్నా అని, సహాయం చేయడంలో అన్ని పార్టీల కంటే ముందుంటుందని తెలిపారు. బాధాతప్త హృదయులకు జనసేన అండగా ఉంటుందని, ఎక్కడ కష్టాలు ఉంటుందో, ఎక్కడ ఆర్తనాథాలు వినిపిస్తుందో, ఎక్కడ ప్రజలు ఇబ్బందుల్లో ఉంటారో అక్కడ జనసేన అండగా ఉంటుందని తెలిపారు. పవన్ కళ్యాణ్ కి పవర్ ఇవ్వండి, ప్రజా పాలన అందిస్తామని తెలియజేశారు. ఈ రాష్ట్రంలో సిద్ధాంతాలకు కట్టుబడి, పూర్వీకులు అడుగుజాడల్లో నడుస్తూ, మానవీతా కోణంలో అడుగులు వేస్తూ, మానవతామూర్తులను గుర్తుకు తెచ్చుకుంటూ తనదైన శైలిలో సేవా దృక్పథంతో కూడిన రాజకీయాలు చేస్తున్నది ఒక్క జనసేన పార్టీ మాత్రమేనని ధీమా వ్యక్తం చేశారు. నియోజకవర్గ ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నది ఏమనగా ఈ నియోజకవర్గ సస్యశ్యామల అవ్వాలంటే, అన్ని గ్రామాల్లో సర్వతో ముఖాభివృద్ధి జరగాలంటే, జనసేన ను ఆదరించాలని, ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఒక్క అవకాశం ద్వారా పవన్ కళ్యాణ్ గారి సారధ్యంలో ఏ నియోజక వర్గం లోని 255 బూత్ లలో 255 గ్రామాలను ఆదర్శవంతమైన గ్రామాలుగా తీర్చిదిద్దుతామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ సందర్భంగా ఆదివారం కురిసిన దెబ్బతిన్న గురవయ్య కుటుంబాన్ని పరామర్శించి నిత్యవసర సరుకులు జనసేన పార్టీ ఆధ్వర్యంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో వెదురు కుప్పం మండల అధ్యక్షులు పురుషోత్తం, ఉపాధ్యక్షులు గోపతి శెట్టి, సతీష్, యతీశ్వర్ రెడ్డి, జిల్లా సంయుక్త కార్యదర్శిలు వెంకటేష్, రాఘవ, మండల కార్యదర్శి దినకర్, అజయ్ జనసైనికులు పాల్గొన్నారు.

## అంజనీ పుత్ర చిరంజీవి వాకర్స్ క్లబ్ సేవలు వెలకట్టలేనివి

**విజయనగరం ( జనస్వరం )** : అంజనీ పుత్ర చిరంజీవి వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో 42 వ డివిజన్ పరిధిలో అయ్యన్న పేట జంక్షన్ వద్దనున్న ఎస్సీ, బీసీ కాలనీలో నిర్వహిస్తున్న మజ్జిగ చలివేంద్రాన్ని వాకర్స్ ఇంటర్నేషనల్ అధ్యక్షుడు ఎస్పీ రవీంద్ర మంగళవారం ఉదయం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంజనీ పుత్ర చిరంజీవి వాకర్స్ క్లబ్ సేవలు అభినందనీయమని,తెలుగు సినిమాకు పెద్ద దిక్కైన మెగాస్టార్ చిరంజీవి స్ఫూర్తితో పెట్టిన ఈ వాకర్స్ క్లబ్ సేవలు వెలకట్టలేనివని, అనతి కాలంలోనే అత్యధిక సేవాకార్యక్రమాలు చేబడుతూ పలు సేవా సంఘాలకు ఆదర్శంగా ఉందనటంలో అతిశయోక్తి కాదని క్లబ్ సేవలను కొనియాడారు. పలువురు పాదచారులకు మజ్జిగను ఆయన పంచిపెట్టారు. అనంతరం క్లబ్ వ్యవస్థాపకఅధ్యక్షుడు, జనసేన నాయకులు త్యాడ రామకృష్ణారావు(బాలు) డాక్టర్ ఎస్పీ రవీంద్రను మరియు క్లబ్ పెద్దలను సత్కరించారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ 102 గవర్నర్ కర్రోతు సత్యం, మాజీ గవర్నర్లు జి.కృష్ణం రాజు, కె.ఎర్నాయుడు,శ్రీ సాయి కృష్ణా వాకర్స్ క్లబ్ అధ్యక్షుడు చెల్లూరి శ్రీనివాసరావు(సి.హెచ్.రమణ), బాలాజీ వాకర్స్ క్లబ్ అధ్యక్షుడు రామరాజు, క్లబ్ గౌరవ అధ్యక్షులు డాక్టర్ ఎ.ఎస్. ప్రకాశరావు మాస్టారు, క్లబ్ గౌరవ సలహాదారులు ఎ.తిరుపతిరావు, వాకర్స్ క్లబ్ పెద్దలు ఆర్.సి.హెచ్.అప్పల నాయుడు, తాడ్డి ఆదినారాయణ, పత్రి సాయి, యోగా గురువు చక్రధర్ పట్నాయక్, కోట్ల సత్యనారాయణ, నలమారాజు, తదితరులు పాల్గొన్నారు.



## బిక్కవోలు గ్రామంలో డొక్కా సీతమ్మ స్ఫూర్తితో చలివేంద్రం ఏర్పాటు




**అనపర్తి ( జనస్వరం )** : బిక్కవోలు మండలం బిక్కవోలు గ్రామంలో మండల మరియు గ్రామ కమిటీ ఆధ్వర్యంలో శ్రీ డొక్కా సీతమ్మ చలివేంద్రం నియోజకవర్గ ఇన్చార్జ్ మర్రెడ్డి శ్రీనివాసరావు గారు ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిక్కవోలు జనసైనికులు చేస్తున్న కార్యక్రమాలు కొనియాడారు ఈరోజు మండల పార్టీ ఉపాధ్యక్షులు కామాకుఅరుణ్ కుమార్ ఐసులు మండల ప్రధాన కార్యదర్శి కర్రి శ్రీను గారు పుచ్చకాయ జ్యూస్ ఏర్పాటు చేయడం జరిగింది. ఇలాగే ప్రతిరోజు కూడా దాతల సహకారంతో చల్లని మజ్జిగ ఫ్రూట్ జ్యూస్ లు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సమన్వయకర్త రావాడ నాగు బిక్కవోలు మండల పార్టీ అధ్యక్షులు ఇందల వీరబాబు, బిక్కవోలు గ్రామ శాఖ అధ్యక్షులు తోట సతీష్(పండు), బిక్కవోలు అనపర్తి మండలాల యువజన విభాగం అధ్యక్షులు కొండబాబు చైతన్య రెడ్డి, బిక్కవోలు జనసేన నాయకులు వడ్లమూరి గోవిందరాజు, అనపర్తి మండలం ఉపాధ్యక్షులు కోరాడ రామారావు, మండల కమిటీ సభ్యులు చంద్రరావు, ప్రసాద్, బిట్టు సతీష్, జనసేన నాయకులు నాగిరెడ్డి, రాంకీ రెడ్డి, సుంకర బుజ్జి, మద్దూరి వీరబాబు జనసేన నాయకులు జనసైనికులు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తిలో KNOW MY CONSTITUENCY కార్యక్రమం



**శ్రీకాళహస్తి ( జనస్వరం )** : 46 వ రోజు KNOW MY CONSTITUEN-CY కార్యక్రమంలో భాగంగా శ్రీకాళహస్తి నియోజకవర్గం జనసేన పార్టీ ఇంఛార్జి శ్రీమతి వినుత కోటా గారు శ్రీరామ్ నగర్ కాలనీలోని వీధుల్లో పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకోవడం జరిగింది. రానున్న ఎన్నికల్లో పవన్ కళ్యాణ్ గారిని ఆశీర్వదించాలని కోరడం జరిగింది. నిత్యావసర ధరలు పెంపు వల్ల పట్టణంలోని ప్రజలు ఇబ్బందులు పడుతున్నట్టు తెలిపారు మహిళలు తెలిపారు. ఇంటి పన్ను, చెత్త పన్ను, కరెంట్ బిల్లులు, గ్యాస్ ధరలు పెరగడంతో ఇబ్బందులు పడుతున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో తొట్టంబేడు మండల అధ్యక్షులు కొప్పల గోపి నాయకులు రవి కుమార్ రెడ్డి, చలమయ్య, నితీష్ కుమార్, చందు చౌదరి, రాజ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మరణించిన జనసైనికుడి కుటుంబాన్ని పరామర్శించిన మంజునాథ్ గౌడ్

**రాయదుర్గం ( జనస్వరం )** : ఈనెల 14 వ తారీకున బొమ్మనహాళ్ మండలంలోని బలుగుడ్డం చెందిన జనసేన పార్టీ క్రియాశీలక సభ్యుడు చాకలి బజప్ప గుండెపోటుతో మృతిచెందడం జరిగింది. ఈరోజు బొమ్మనహాళ్ మండలం పర్యటనలో బొజ్జప్ప ఇంటికి వెళ్లి కుటుంబసభ్యులను పరామర్శించి ఆర్థికసాయం అందించిన రాయదుర్గం జనసేన ఇంచార్జ్ మంజునాథ్ గౌడ్ జనసేనపార్టీ అండగా ఉంటుందని భరోసా ఇవ్వడం జరిగింది. ఎవరికి ఏం కష్టం వచ్చినా జనసైనికులకు అండగా జనసేనపార్టీ అండగా ఉంటుందని ఆయన అన్నారు.



# పోతిన మహేష్ గారి ఆధ్వర్యంలో ఇంటింటికి రాబోయే మన జనసేన ప్రభుత్వం కార్యక్రమం



విజయవాడ ( జనస్వరం ) : జనసేన పార్టీ విజయవాడ పశ్చిమ నియోజకవర్గ ఇన్చార్జి పోతిన వెంకట మహేష్ గారి ఆధ్వర్యంలో ఇంటింటికి రాబోయే మన జనసేన ప్రభుత్వం కార్యక్రమం 17వ రోజు 35వ డివిజన్ అధ్యక్షులు NS ప్రదీప్ రాజ్ గారి ఆధ్వర్యంలో పూర్ణానంద పేట, చాంద్ కళ్యాణ మండపం మహమ్మద్ బేగ్ స్ట్రీట్ వద్ద నుండి వద్దనుండి ప్రారంభించి 35వ డివిజన్ లో పలు ప్రాంతంలో పర్యటించడం జరిగింది. మీడియా పాయింట్ వద్ద పోతిన మహేష్ గారు మాట్లాడుతూ ఇంటింటికి రాబోయే మన జనసేన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఈరోజు 35 డివిజన్లోని చాంద్ కళ్యాణ మండపం, సంజీవరావు వీధి మరియు పరిసర ప్రాంతాల్లో పర్యటించడం జరిగిందని, పర్యటనలో ప్రతి ఇంటికి కూడా వెళ్లి జనసేన పార్టీ నాయకుడు పవన్ కళ్యాణ్ గారు ప్రజా సంక్షేమం కోసం ఈ రాష్ట్ర అభివృద్ధి కోసం చేస్తున్నటువంటి అనేక పోరాటాలను ప్రజలకు తెలియజేయడం జరిగిందని, ముఖ్యంగా ఇసుక పాలసీ మార్చాలని పవన్ కళ్యాణ్ గారు చేసిన పోరాటం గురించి గానీ, రాజధాని అమరావతి ఇక్కడే ఉండాలని ఇది అభివృద్ధి వికేంద్రీకరణ కాదని ఇది రాష్ట్రాన్ని కొల్లగట్టాలనే కుట్రనే అంశం మీద మరియు కౌలు రైతులకి పవన్ కళ్యాణ్ గారు చేస్తున్నటువంటి ఆర్థిక సాయం, యువతకి ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ కోసం జాబ్ క్యాలెండర్ రిలీజ్ చేయాలనే మొదలగు అంశాలను ప్రజలకు తెలియజేయడం జరిగిందని, జగన్మోహన్ రెడ్డి గారికి ఒక అవకాశం ఇచ్చినందుకు ప్రజలు ఏ విధంగా ఇబ్బంది పడుతున్నారని, నిత్యవసర ధరలు విపరీతంగా పెరిగిపోయాయి అని, చెత్త పై పన్ను వసూలు చేస్తున్నారని, ఇటువంటి పరిపాలన ఎన్నడూ చూడలేదని ఇటువంటి పనికిమాలిన వ్యక్తి మాకు అవసరం లేదని ఈసారి మేము పవన్ కళ్యాణ్ గారికి మా సంపూర్ణ మద్దతు తెలియజేస్తామని ప్రజలు అందరూ కూడా స్వచ్ఛందంగా తెలియజేస్తున్నారు అని, స్థానిక కార్పొరేటర్కు తమ సమస్యలు చెప్పుకుందాము అనుకుంటే అందుబాటులో ఉండటం లేదని, క్యాన్సర్ పేషంటు ఆర్థిక సాయం కోసం కార్పొరేటర్ గారి దగ్గరికి వెళ్తే కనీస స్పందన కూడా లేదని, కనీసం ఫోన్లో కూడా అందుబాటులో ఉండరని, ప్రజా సమస్యలు పట్టించుకోనటువంటి వ్యక్తులు ప్రజాప్రతినిధులుగా పనికిరారని, నిత్యం ప్రజా సమస్యలు పరిష్కారం చేసే స్థాయిలో జనసేన నాయకులు అందుబాటులో ఉన్నారని, స్థానిక ప్రజలు చెప్పున్నారు అని రాబోయే రోజుల్లో ఈ నియోజకవర్గంలో జనసేన పార్టీనే గెలవాలని, ప్రజలందరూ కూడా రాబోయే ఎన్నికల్లో జనసేన పార్టీ అధికారంలోకి రావాలని పవన్ కళ్యాణ్ గారు ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటున్నారని అన్నారు.

డివిజన్ అధ్యక్షులు NS ప్రదీప్ రాజ్ మాట్లాడుతూ ఇంటింటికి రాబోయే మన జనసేన ప్రభుత్వ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చినటువంటి పోతిన వెంకట మహేష్ గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అని ఇంటింటికి రాబోయే మన జనసేన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా చాంద్ కళ్యాణమండపం, సంజీవరావు వీధి తదితర ప్రాంతాల్లో పర్యటించి ప్రతి ఒక్కరి యొక్క సమస్యలు తెలుసు కోవడం జరిగిందని ప్రతి ఒక్కరు కూడా ప్రభుత్వం యొక్క వ్యతిరేకతను తెలియజేస్తున్నారని అదే విధంగా వారి సమస్యను కూడా చెప్పుకోవడం జరిగిందని వాటిని నోట్ చేసుకుని వాటిని పరిష్కరించే దిశగా అడుగులు వేస్తామని అన్నారు. మల్లెపు విజయలక్ష్మి మాట్లాడుతూ ఈరోజు 35వ డివిజన్ లో జనసేన పార్టీ పశ్చిమ నియోజకవర్గ ఇంచార్జ్ పోతిన వెంకట మహేష్ గారి ఆధ్వర్యంలో ఇంటింటికి రాబోయే మన జనసేన ప్రభుత్వ కార్యక్రమం చేపట్టడం జరిగిందని రెండు వారాలుగా డివిజన్లో పర్యటించడం జరిగిందని ఆయా ఆయా డివిజన్లోని సమస్యలను గత సోమవారం స్పందన కార్యక్రమంలో ఫిర్యాదు చేయడం జరిగిందని ,స్పందనా లో పెట్టినటువంటి ప్రతి సమస్యను త్వరితగతిన పరిష్కారం చేయాలని అలాగే మేయర్ గారికి కొన్ని సమస్యలను వివరించడం జరిగిందని మేయర్ గారు ఆ సమస్యలను చూస్తానని చెప్పడం జరిగిందని చూస్తానంటే కుదరదు అని ఆ సమస్యను వెంటనే పరిష్కారం చేయాలని మేయర్ గారిని మున్సిపల్ కమిషనర్ గారిని జనసేన పార్టీ తరఫున మేము డిమాండ్ చేస్తున్నామని, రానున్న రోజుల్లో మరిన్ని డివిజన్లో పర్యటించి డివిజన్ సంబంధించిన సమస్యలను స్పందన లో ఫిర్యాదు చేస్తామని అలాగే స్పందనలో ఫిర్యాదు చేసినటువంటి ప్రతి సమస్యను కూడా వెంటనే పరిష్కరించాలని కూడా జనసేన పార్టీ తరపున మేము డిమాండ్ చేస్తున్నామని అన్నారు ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు సుమన్ నాయక్, నవీన్ రాజ్, డివిజన్ అధ్యక్షులు ఆకుల రవిశంకర్, ,కొరగంజి వెంకటరమణ, ,బొమ్ము రాంబాబు , సిగానంశెట్టి రాము, మల్లెపు విజయలక్ష్మి, ఏలూరు సాయి శరత్, రెడ్డిపల్లి గంగాధర్, స్టాలిన్ శంకర్, పొట్ట సాయికుమార్, పిలిచేరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మన ఇల్లు – మన జనసేన కార్యక్రమం నిర్వహించిన రోసనూరు సోమశేఖర్



**సూళ్లూరుపేట ( జనస్వరం )** : దొరవారి సత్రం మండలం ఏకొల్లు పంచాయితీ పాలెంపాడు గ్రామం మరియు వెనుంబాక పంచాయితీ ఆదివాసీ కాలనీలో సుమారు 220 పైగా కుటుంబాలను సూళ్లూరుపేట నియోజకవర్గ జనసేన యువనేత రోసనూరు సోమశేఖర్ సందర్శించారు. స్థానిక జనసైనికుల ఆధ్వర్యంలో మన ఇల్లు – మన జనసేన కార్యక్రమంలో భాగంగా ప్రతి కుటుంబాన్ని కలుస్తూ, స్థానిక సమస్యలు ప్రజలను నేరుగా అడిగారు. రోడ్లు, నీళ్ళు, కరెంట్ సమస్యలను పరిష్కరించండి వెంటనే అని మమ్మల్ని అడిగారు. ఖచ్చితంగా మండల అధికారులతో మాట్లాడుతామని పరిష్కార దిశగా చర్చిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. అలానే పాలనలో మార్పు తీసుకురావాలి అన్న కోణంలో జనసేన పార్టీ గాజు గ్లాసు గుర్తుపై ఓట్లు వేసి 2024 లో జనసేన పార్టీ అధ్యక్షులు పవన్_కళ్యాణ్ గారిని ముఖ్యమంత్రిని చేయవలసిందిగా ప్రజలను కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో DV సత్రం మండల జనసేన పార్టీ ఉపాధ్యక్షుడు యల్లంపాటి రిషి, ప్రధాన కార్యదర్శి మణి, చరణ్ సాయి, శ్రీను మరియు స్థానిక జనసైనికులు పాల్గొన్నారు.

## చీపురుపల్లిలో కొనసాగుతున్న జనవాణి – జన చైతన్య కార్యక్రమం



చీపురుపల్లి ( జనస్వరం ) : చీపురుపల్లి నియోజకవర్గం గరివిడి మండలం గొట్నంది గ్రామంలో కొల్లి రాము, కొల్లి ఆశిరయ్య గ్రామ జనసైనికులు ఆధ్వర్యంలో 5 వ రోజు జనవాణి – జన చైతన్య యాత్ర లో భాగంగా గొట్నంది గ్రామంలో ప్రతి గడపకు పవన్ కళ్యాణ్ గారి సిద్ధాంతాలను ఆశయాలను, మేనిఫెస్టో తీసుకెళ్లడం జరిగింది. మరియు ముఖ్యంగా రైతులకు రుణమాఫీ కల్పించమని, వెల్లిన ప్రతి ఇళ్లలో వికలాంగులుకు,60 సవత్సరాల వృద్ధులుకు పెంక్షన్ రావటం లేదని దీన్ని పరిష్కరించమని గ్రామ ప్రజలు వారి సమస్యలను తెలియపరిచారు. అలాగే గ్రామంలో మాకు ఊహించని అశేషమైన ప్రజల స్పందన లభించింది ప్రతి ఒక్కరూ పవన్ కళ్యాణ్ గారికి ఒక అవకాశం ఇద్దాం అనే మాటే వినిపిస్తుంది గ్రామం మొత్తం ఈ కార్యక్రమానికి గ్రామ ప్రజలు సహకారం లభించినందున పవన్ కళ్యాణ్ గారి తరపున కృతజ్ఞతలు ఇలాగే మిగిలిన నియోజకవర్గంలో ఉన్న గ్రామాల్లో కూడా పవన్ కళ్యాణ్ గారు సిద్ధాంతాలను ఆశయాలను సామాన్య ప్రజల కోసం ఆయన ఏం చేస్తారో అన్నది ప్రతి ఒక్కరికి తెలియజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు, జనసేన నాయకులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక త్రవ్వకాలపై నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ఇచ్చిన తీర్పును అమలు చేయాలి



**గుంటూరు ( జనస్వరం )** : ఉమ్మడి బాపట్ల జిల్లా కలెక్టర్ ఆఫీస్ లో జరుగుతున్న గ్రీవెన్స్ కార్యక్రమంలో జిల్లాలో జరుగుతున్న అక్రమ ఇసుక తవ్వకాలను వెంటనే నిలిపివేయాలని కలెక్టర్ గారికి మరియు జిల్లా ఎస్పీ గారికి గుంటూరు జిల్లా అధ్యక్షులు, జిల్లా కార్యదర్శి సోమరౌతు అను రాధ,జనసేన పార్టీ రాష్ట్ర నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఉమ్మడి బాపట్ల జిల్లా వేమూరు నియోజవర్గం కార్యదర్శి సోమారౌతు అను రాధ గారు మాట్లాడుతూ గత నెల 23వ తేదీన నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్, చెన్నై వారు ఆంధ్ర రాష్ట్రంలో ఇసుక త్రవ్వకాలు పర్యావరణానికి హాని కలిగేలా జరుగుతున్నాయని వెంటనే నిలుపుదల చేయాలని, మరలా కొత్తగా పర్యావరణ అనుమతులు తీసుకోవాలని అప్పటివరకు ఇసుక త్రవ్వకాలు జరపకూడదని 18 కోట్ల రూపాయలు జరిమానా విధిస్తూ తీర్పు జారీ చేయడం జరిగింది. అయినప్పటికీ అధికార పార్టీ నాయకులు కొందరు అధికారులు అండదండలతో ఇష్టారాజ్యంగా ఇసుక త్రవ్వకాలు జరుపుతున్నారని, jay-pee అనే ఒక డొల్ల కంపెనీని అడ్డం పెట్టుకొని ముఖ్యమంత్రి గారు వందల కోట్ల రూపాయలు దోపిడీ చేస్తున్నారని,ముఖ్యంగా ఉమ్మడి గుంటూరు జిల్లాలో పెదకూరపాడు నియోజవర్గ శాసనసభ్యులు ఉమ్మడి గుంటూరు జిల్లాకి సంబంధించిన ఇసుక త్రవ్వకాల కోసం ముఖ్యమంత్రి గారికి నెలకి 20 కోట్ల రూపాయలు చెల్లించే విధంగా ఒప్పందం చేసుకొని ఇష్టానుసారంగా నదికి అడ్డంగా రహదారులు నిర్మించి మరి ఇసుక త్రవ్వకాలు జరుపుతున్నారని, దీనివలన పర్యావరణానికి హాని కలగడమే కాకుండా చాలామంది ప్రాణాలు పోవడానికి కారణం అవుతుందని, ఇటీవల 15 రోజుల్లోపు పెదకూరపాడు నియోజకవర్గంలో ముగ్గురు, కొల్లిపర మండలంలో ఒకరు ఇసుక త్రవ్వకాల వల్ల ఏర్పడిన ఆగాదాలలో పడి చనిపోయారని తెలియజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ గారికి వినతిపత్రం ఇస్తూ ఎన్జీటీ ఆర్డర్ ని అమలు చేయాలని లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా జనసేన పార్టీ నుండి పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు నిర్వహించి, ఇసుక రీచ్ ల నుండి ఒక్క లారీని కూడా బయటికి రానివ్వమని హెచ్చరించారు.

## జయరాం రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటా జనసేన కార్యక్రమం



**అనంతపురం ( జనస్వరం )** : అనంతపురం నియోజకవర్గంలో ఆముదాల స్ట్రీట్, గాలం వీధి, అశ్వత్థ నగర్ నందు అనంతపురం జిల్లా ఉపాధ్యక్షులు లాయర్ జయరాం రెడ్డి ఇంటింటా జనసేన కార్యక్రమం నిర్వహించారు. అనంతపురం నియోజకవర్గ ప్రజలతో మమేకమై జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గారు ఏ ఆశయ సాధన కోసమైతే జనసేన పార్టీని స్థాపించారో ఆ ఆశయాలను వివరిస్తూ స్థానిక ప్రజలతో మమేకమై స్థానిక సమస్యలు తెలుసుకొని జనసేన పార్టీ ఆవశ్యకతను, క్రియాశీలక సభ్యత్వ ఆవశ్యకతను తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా జనసేన ఉపాధ్యక్షులు లాయర్ కుంటిమద్ది జయరాం రెడ్డి, మురళీకృష్ణ, దేవరాయల విజయ్, వినోదం లోకేష్, భవాని నగర్ మంజునాథ్, బాల కార్తీక్, సాయి, ప్రవీణ్ కుమార్, నారాయణ నాయక్, హేమంత్ నాయక్, కళ్యాణ్, కర్ణ, ప్రసన్న నాయక్ , రాజు, మహేష్ కుమార్, ప్రవీణ్ కుమార్, వెంకటకృష్ణ, ప్రణీత్ కుమార్, మహేశ్వర్ రెడ్డి ఈశ్వరయ్య, ఓబులేసు మరియు జనసేన నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పాలకొల్లులో జనం చెంతకు జనసేన కార్యక్రమం



**పాలకొల్లు ( జనస్వరం )** : పోడూరు మండలంలో బోనం చినబాబు ఆధ్వర్యంలో పోడూరు మండల అధ్యక్షులు పితాని వెంకటేష్ గారి అధ్యక్షతన, జనం చెంతకు జనసేన కార్యక్రమం 5వ రోజు వేడంగి గ్రామంలో రెండవ రోజు విజయవంతంగా ముగిసింది. ఈ గ్రామంలో అధికారంలో ఉన్న పార్టీ చేసే అక్రమాలను, అవినీతి పరిపాలనను, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుంటూ ముందుకు సాగింది. వాటికి పరిష్కారం వచ్చే దిశగా జనసేన ఎప్పుడు ముందుంటుంది అని ప్రజలకు జనసేన ఎప్పుడు అండగా నిలబడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఉన్నమట్ల ప్రేమ్ కుమార్, పోడూరు మండలం ఎంపీటీసీ నరసింహారావు, మానేపల్లి శ్రీధర్, గ్రామ అధ్యక్షులు కొర్రకూటి హరి, వేడంగి పాలెం అధ్యక్షులు లంకలపల్లి ప్రసాద్, వీర మహిళలు రియా, పద్మజ, విష్ణుకుమారి, సైనికులు వెంపటాల వంశి, బొర్ర మణికంఠ, గుబ్బల ఉదయ్ భాస్కర్, చందు, శ్రీను పాల్గొన్నారు.

## సెయింట్ పీటర్ సెయింట్ జోసెఫ్ స్కూల్స్ మూయొద్దు రద్దు చేయొద్దు

**నెల్లూరు ( జనస్వరం )** : 900 మంది పేద విద్యార్థులకు ఆల్టర్నేట్ అడ్మిషన్ మీరు ఇప్పించగలరా అవి చూపకుండా స్కూళ్లు ఎలా మూస్తారు..? రెండుసార్లు గెలిచిన సిటీ ఎమ్మెల్యే అనిల్ కుమార్ పేద విద్యార్థుల చదువును గాలికి వదిలేసి, తల్లిదండ్రులు ఎవరైనా కలెక్టరేట్ వద్దకు వెళ్తే మీ సంక్షేమ పథకాలు రద్దు చేస్తామని తమ స్థానిక నాయకులతో బెదిరించడం సిగ్గుచేటు. సెయింట్ పీటర్ సెయింట్ జోసెఫ్ స్కూల్స్ మూయొద్దు. మా పిల్లల విద్యా కాల రాయొద్దు... అంటూ తల్లిదండ్రులతో కలిపి జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్, ఉపాధ్యక్షులు సుధీర్ బద్దెపూడి కలెక్టరేట్ వద్ద నిరసన తెలిపారు. కలెక్టర్ అందుబాటులో అందుబాటులో లేకపోవడంతో ఆర్డీవో గారికి వినతిపత్రం ఇవ్వగా డిఇవో గారిని పిలిచి 900 మందికి ఆల్టర్నేట్ గా అడ్మిషన్ మీరు ఇప్పించగలరా స్కూళ్లు ఎలా మూస్తారు..? అని డి ఆర్ ఓ గారు ప్రశ్నించి దీనిని పరిశీలించి తగిన చర్యలకు ఆదేశాలు ఇచ్చారు. ఈ సందర్భంగా గునుకుల కిషోర్ మాట్లాడుతూ. సెయింట్ పీటర్స్ హై స్కూల్ నందు 220 మంది,సెయింట్ జోసెఫ్స్ బాయ్స్ ఎలిమెంటరీ స్కూల్ నందు 160 మంది, సెయింట్ జోసెఫ్స్ గర్ల్స్ ఎలిమెంటరీ స్కూల్ నందు 226 మంది, సెయింట్ జోసెఫ్స్ గర్ల్స్ హై స్కూల్ నందు 366 మంది సెయింట్ జోసెఫ్ మొత్తం దాదాపు 900 మంది విద్యార్థులు చదువుతున్నారు. రెండుసార్లు గెలిచిన సిటీ ఎమ్మెల్యే అనిల్ కుమార్ పేద విద్యార్థుల చదువును గాలికి వదిలేసి, తల్లిదండ్రులు ఎవరైనా కలెక్టరేట్ వద్దకు వెళ్తే మీ సంక్షేమ పథకాలు రద్దు చేస్తామని తమ స్థానిక నాయకులతో బెదిరించడం సిగ్గుచేటన్నారు. కొత్తగా గవర్నమెంట్ జీవో ను అనుసరించి ఎడిడెట్ స్కూల్ అయినా వీటిని రద్దు చేస్తున్నామని మీరు వేరే స్కూల్లు చూసుకోవాలని పిల్లల తల్లిదండ్రులకు ఈ వారంలో చెప్పి ఉన్నారు. సంతపేట కబడ్డీ పాలెం పరిధిలో దాదాపుగా ప్రభుత్వ విద్యా సంస్థలు అంత కెపాసిటీ కలిగిన ఆల్టర్నేటివ్ ఏమీ లేవు.గత సంవత్సరాలలో ఆండాలమ్మ స్కూలు మరియు ఎస్ఆర్కే స్కూలు ఇప్పటికే మూసివేసి ఉన్నారు. ఇక ఉన్న ఒక ఎలిమెంటరీ స్కూల్ కూడా ఒకటి రెండు గదులతో దాదాపు 60,70 మంది విద్యార్థులతో కిక్కిరిసి ఉంది. అందునా నెల్లూరులో చారిత్రాత్మకంగా పేరుబడిన ఈ స్కూల్లో రద్దు అందరూ హర్షించదగిన విషయం కాదు. ప్రభుత్వమే ఈ స్కూలును హెరిటేజ్ గా భావించి నడిపించినచో మంచిది. లేనియెడల సదరు ఏరియాల్లో గవర్నమెంట్ స్కూల్ ప్రత్యామ్నాయంగా చూపు వరకు స్కూల్లు నడిపించే బాధ్యతలను ప్రభుత్వం తీసుకోవలసింది. ఈ ప్రాంతాలలో నివసించే వారందరూ పేదా బిక్కీ బడుగు బలహీన వర్గాలకు చెందిన వారు కావడంతో వారి విద్యా అవసరతను గమనించి సత్వరమే చర్యలు తీసుకొని ఈ సమస్య




పరిష్కరించగలరు అని కలెక్టరు గారి తరపున ఆర్ డి ఓ గారిని కోరటం జరిగింది. డి ఆర్ ఓ గారు కూడా సానుకూలంగా స్పందించి 900 మంది పేద విద్యార్థుల్ని ఎక్కడ అడ్మిట్ చేయగలరు అని డిఇఓ గారిని ప్రశ్నించి దానికి తగు చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించారు. పేద విద్యార్థులకు చదువుకు జనసేన పార్టీ తరపున అండగా నిలబడతాం... ఈ విషయంలో ఎంత దూరమైనా తగ్గకుండా స్కూల్స్ యధావిధిగా కొనసాగేందుకు మా వంతు మేం ప్రయత్నం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తల్లి దండ్రులతో పాటు గునుకుల కిషోర్, సుధీర్ బదిదిపూడి, ఉమాదేవి, అశోక్, ఖలీల్, ప్రసన్న, మౌనిష్, వర, బన్నీ తదితరులు పాల్గొన్నారు.

## గునుకుల కిషోర్ ఆధ్వర్యంలో జనసేన విద్యా దీక్ష

**నెల్లూరు ( జనస్వరం )** : వందలాది సంవత్సరాల చరిత్ర కలిగిన సెయింట్ పీటర్, సెయింట్ జోసెఫ్ నెల్లూరు స్కూల్స్ ని మూయవద్దు అందులో చదువుతున్న 900 మంది పేద విద్యార్థులు చదువుని కాల రాయొద్దు అంటూ జనసేన పార్టీ నెల్లూరు జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ ఆధ్వర్యంలో స్థానిక కపాడి పాలెం ఆర్.సి.యం చర్చి ఎదురుగా ఈరోజు దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దాదాపుగా 15 రోజుల నుంచి సిటీలో పేద బడుగు వర్గాలకు దాదాపు 100 సంవత్సరాలుగా విద్య ను అందిస్తున్న ఈ స్కూళ్ళ ను మూయవద్దని పలుమార్లు మీడియా ముందు ప్రస్తావించాము..అయినా కూడా సిటీ ఎమ్మెల్యే అనీల్ కి చీమ కుట్టినట్లు కూడా లేదు అనిపిస్తుంది. ఈ ప్రాంతపు ఓటర్లన్నా,వారి బిడ్డల చదువన్నా వారికి లెక్కలేనట్లుంది, అదే మీ బిడ్డలు చదువు విషయంలో ఇంత అజాగ్రత్త వహిస్తారా ? అని.. జనసేన పార్టీ తరపున నేను ప్రశ్నిస్తున్నాను. ప్రభుత్వం వేసిన కమిటీలో అన్ని వసతులు,ఆక్టివిటేస్ సరిగా ఉన్నాయని సర్టిఫై చేసినా ప్రభుత్వం ఈ స్కూళ్ళ ను ప్రభుత్వం ఎందుకు మూసివేయాలనుకుంటుందో తెలియడం లేదు. దగ్గర్లో గవర్నమెంట్ స్కూల్ ఏది లేదు,ఇంతమంది చదువులు వృధా అవుతున్నాయని ఎన్నిసార్లు అడిగినా ప్రయోజనం శూన్యం. మొన్న ఆర్డీవో గారు డిఈఓ గారిని పిలిచి ఈ తొమ్మిది వందల మందికి మనం అడ్మిషన్లు ఇప్పించగలమా..? లేని పక్షంలో ఒక్క సారిగా స్కూళ్ళ ను ఎలా మూసివేస్తారు పరిశీలించండి అని విచారణ చేపట్టమని కోరగా స్థానిక స్కూళ్ళ యజమాన్యం మాత్రం ఇదే చివరి రోజు ఇక నుంచి ఈ స్కూల్ ఉండదు అని ప్రకటిస్తున్నారు. స్థానిక వైసీపీ నాయకులేమో ఈ స్కూలు మూయొద్దంటూ ఎవరైనా నిరసన కార్యక్రమానికి వెళ్తే సంక్షేమ పథకాలు రద్దు చేస్తామని తల్లిదండ్రులను బెదిరిస్తున్నారు,మీ బిడ్డల చదువుల కోసమే మేము పోరాడుతున్నాం. మా అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గారు ఎప్పుడు చెప్పిన విధంగా ప్రజలు భయపడి మాతో నడిచినా నడకపోయినా మేము మాత్రం వారి ప్రయోజనాల కోసం అండగా నిలబడతాము. ఎట్టి పరిస్థితుల్లో ఎంతోమంది వివేకవంతులను తయారు చేసిన ఈ స్కూల్ల ని నెల్లూరు నగరం కోల్పోకుండా చూసుకుంటాము. కొత్త అడ్మిషన్ లు ఆపి ఈ స్కూల్లో ఉన్న 900 మంది విద్యార్థులు చదువు పూర్తయ్యే వరకూ కొనసాగించాల్సిన పరిస్థితి ఉందని ప్రభుత్వానికి తెలియజేస్తాము. మొన్న ఈ మధ్య నాకు తెలిసిన కుర్రోడిని ఏం చదువుతున్నావ్ అని అడిగితే దానికి సమాధానం గా ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం విఆర్ కళాశాల లో చదివాను. రెండవ సంవత్సరంలో కాలేజ్ ఎత్తివేయడంతో డబ్బు కట్టి బయట చేరలేక చదువు మానేశానని చెప్పాడు. ఈ విషయం నన్ను చాలా బాధించింది కాస్త కోస్తూ చదువుకోవాలన్న ధ్యేయం ఉన్న పిల్లల్ని కూడా ఈ వైసీపీ ప్రభుత్వం నిర్వీర్యం చేసి పేదలకు విద్యను అందని ద్రాక్ష గానే చేస్తుంది. నిర్వాహకులు ఏమో ప్రభుత్వం నుంచి మాకు ఒత్తిడి ఉంది వందల సంవత్సరాలు నిర్వహించిన మాకు ఇప్పుడేమీ కష్టం కాదు మీకు ఏమైనా ఉంటే గవర్నమెంట్ అనే ప్రశ్నించుకోండి అని జవాబు చెప్పారు. ఇన్ని సంవత్సరాల నుంచి స్కూల్స్ నిర్వహిస్తున్న చర్చి సిబ్బంది పిల్లలను ఎంతో క్రమశిక్షణగా ఎంతో నైపుణ్యవంతులుగా తీర్చిదిద్దారు. ఒక తల్లి బిడ్డల్ని ఎన్ని సంవత్సరాలు చూసుకుంటుంది అనే లిమిట్ లేదో అదే విధంగా వీరు కూడా ఎన్ని సంవత్సరాల రన్ చేయడానికి కూడా సిద్ధంగా ఉన్నారు. ఒకసారి ప్రభుత్వం వీరి నుంచి స్కూలు వెనక్కి తీసుకున్నప్పుడు కూడా మేము బిడ్డలు చదువు నిమిత్తం నిలబడగలమని మరలా తిరిగి విజయవంతంగా నిర్వహించారు. ప్రభుత్వం నుంచి వస్తున్న ఒత్తిడుల కారణంగానే చర్చి




నిర్వాహకులు దానికి ఒప్పుకున్నారే గాని చర్చి నిర్వాహకుల తప్పేమీ కాదు. ఈ వైసీపీ ప్రభుత్వం ఈ స్కూళ్లను బెదిరించి మూయిస్తున్నట్లుగా స్పష్టంగా అర్థం అవుతుంది. జనసేన ప్రస్తావించింది కాబట్టి ఇది మా సమస్య వైసిపి నాయకులు సమస్య కాదు అని కాకుండా ఇది ప్రజా సమస్య అని దృష్టిలో పెట్టుకొని పేదల విద్యను నిర్లక్ష్యం చేయకుండా తగు చర్యలు తీసుకొని ఈ విద్యా సంస్థలను కాపాడాలని కోరుకుంటున్నాను. పేదల విద్య కోసం మంచి పని చేస్తూ చేస్తున్నావు అని నాకు అంతర్గతంగా మద్దతునిచ్చిన నా శ్రేయోభిలాషులకు,నెల్లూరు జిల్లా చుట్టుపక్కల నుంచివచ్చి మద్దతు తెలిపిన జనసేన నాయకులు మరియు జన సైనికులు వీర మహిళలకు హృదయపూర్వక నమస్కారాలు తెలియజేసు కుంటున్నాను. రానున్న రోజుల్లో ప్రజాప్రయోజనాల కోసం నిరంతరం శ్రమిస్తూనే ఉంటాము అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా నాయకులు, జనసైనికులు, వీరమహిళలు తదితరులు పాల్గొన్నారు.

## టీటీడీ వెబ్ సైట్లపై తిరుపతి పోలీస్ స్టేషన్ లో జనసేన నాయకుల ఫిర్యాదు



**తిరుపతి ( జనస్వరం )** : టీటీడీ వెబ్ సైట్ లో దర్శనం, గదులు బుక్ చేసుకున్న భక్తులకు షాక్ తగులుతోందని, దర్శన టికెట్లకు తీసుకోవాల్సిన డబ్బులకంటే అధికంగా వసూలు చేస్తున్నారని, టీటీడీ జీఎస్టీ పరిధిలో ఉందా? జగన్ ట్యాక్స్ పరిధిలో ఉందా? అంటూ ఇలాంటి దొంగ వెబ్సైట్లలోనే కాకుండా, అఫీషియల్ టీటీడీ వెబ్ సైట్లలో మోసాలు జరగటం ఏంటని ప్రశ్నించారు. వెంటనే సంబంధిత వ్యక్తులపై కఠిన చర్యలు చేపట్టి, కొత్త వెబ్ సైట్ ను అందుబాటులోకి తీసుకురావాలని, ఇంత జరుగుతున్నా టీటీడీ అధికారులు ఎందుకు స్పందించడం లేదని, భక్తుల నుండి అధిక వసూళ్లలో టీటీడీ పాలకమండలి హస్తమేమైనా ఉందా అని అన్నారు. ప్రశ్నిస్తే కేసులు పెట్టే టీటీడీ ఈఓ ధర్మారెడ్డి దీనిపై ఏం సమాధానం చెబుతారో తెలియజేయాలని, టీటీడీ కేసులు పెట్టడం, మంత్రులతో సిఫార్సులు చేయించుకోవడం మానుకుని భక్తులకు ఉపయోగపడే నిర్ణయాలు తీసుకోవాలని జనసేన నేత కిరణ్ రాయల్ శనివారం ఈస్ట్ పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో తిరుపతి పట్టణ అధ్యక్షుడు రాజారెడ్డి, బాబ్జి, రాజేష్ యాదవ్, హేమ కుమార్, రాజ మోహన్, కిషోర్, మనోజ్, రమేష్ కుమార్, విజయ రెడ్డి, రెడ్డి ప్రసాద్, సాయి దేవ్, ఆది కేశవులు, జయరెడ్డి, లావణ్య, వందనలతో కలిసి టీటీడీలో జరుగుతున్న అవినీతి, అక్రమాలను అరికట్టాలని డిమాండ్ చేశారు.

## డొక్కా సీతమ్మ గారి పేరు మీద జనసేన నాయకుల చలివేంద్రం ఏర్పాటు



**సత్తెనపల్లి ( జనస్వరం )** : రాజుపాలెం మండలంలో స్వాతంత్ర్య సమరయోధుడు పద్మభూషణ్, స్వర్గీయులువావిలాల గోపాల కృష్ణయ్య గారి 20వ వర్ధంతి సందర్భంగా మండల కార్యాలయం నందు గోపాలకృష్ణ గారికి మండల అధ్యక్షుడు తోట నరసయ్య ఆధ్వర్యంలో సత్తెనపల్లి నియోజకవర్గ నాయకులు బొర్రా వెంకట అప్పారావు గారు ఘన నివాళులర్పించడం జరిగినది. అనంతరం మండల కేంద్రంలో*డొక్కా సీతమ్మ గారి ఉచిత మంచినీటి చలివేంద్రం నిర్వహించడం జరిగినది.ఈ సందర్భంగా బొర్రా వెంకట అప్పారావు మాట్లాడుతూ మిగతా పార్టీల్లో అందరి నాయకుల్లా తమ సొంత పేరుతో ఇలాంటి సేవా కార్యక్రమాలు చేస్తూ ఉంటారు. కానీ జనసేన పార్టీలో మా నాయకుడు పవన్ కళ్యాణ్ గారు ఎందరో మహానుభావుల స్ఫూర్తితో ఆ మహనీయుల పేర్లు ఇలాంటి కార్యక్రమాలు పెట్టడం చూశామన్నారు. భావితరాలకు ఆదర్శంగా వారి యొక్క స్ఫూర్తిని తెలియజేసే విధంగా ఇలాంటి మహానుభావుల పేర్లు మీద ఇలాంటి కార్యక్రమాలు చేయడం ఒక జనసేన పార్టీకే ఈ గొప్పతనం దక్కుతుందని అన్నారు. అలాగే మరెన్నో సేవా కార్యక్రమాలు కూడా చేయాలని జనసైనికులు పిలుపునివ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో అనుపాలెం గ్రామ అధ్యక్షుడు, తోట లక్ష్మీనారాయణ, రాజుపాలెం మండలం గ్రామ అధ్యక్షులు, మండలంలోని మండల కమిటీ సభ్యులు గ్రామ కమిటీ సభ్యులు, గ్రామ అధ్యక్షులు, జనసైనికులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

## జనసేనకు అవకాశం ఇచ్చి ప్రజా ప్రభుత్వాన్ని స్థాపిద్దాం : బండారు శ్రీనివాస్

**కొత్తపేట ( జనస్వరం )** : రావులపాలెం మండలం ఈతకోట గ్రామంలో జనసేనకు అవకాశం ఇచ్చి నూతన ప్రజా ప్రభుత్వాన్ని స్థాపిద్దామని కొత్తపేట నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ బండారు శ్రీనివాస్ అన్నారు. అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజక వర్గం రావులపాలెం మండలం ఈతకోట గ్రామంలో జనసేనపార్టీ, గ్రామ అధ్యక్షులు ఎర్రంశెట్టి రామ్మోహన రావు (రాము) అధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జనం బాటలో జనసేన, జనసేనకు అవకాశం ఇద్ధాం పాదయాత్రలో భాగంగా జనసేనపార్టీ కొత్తపేట నియోజక వర్గం ఇంచార్జ్ బండారు శ్రీనివాస్ పాల్గొని అలుపెరగని ప్రయాణంతో గడపగడపకు తిరుగుతూ జనసేన పార్టీ యొక్క సిద్ధాంతాలు,ఆశయాలను వివరిస్తూ ఉండగా ఈ పాదయాత్రలో కనీవిని ఎరుగని రీతిలో జనసైనికులు మేము సైతం అంటూ అధిక సంఖ్యలో పాల్గొన్నారు. రాబోయే ఎన్నికలలో రాష్ట్రమంతటా విజయంతో పాటుగా నియోజకవర్గం ఎమ్మెల్యేగా బండారు శ్రీనివాసుని గెలిపించి తీరుతామని మహిళలు అధిక సంఖ్యలో పూలవర్షం కురిపిస్తూ, మంగళ హారతులతో ఇంటింటికి ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా బండారు శ్రీనివాస్ మాట్లాడుతూ 2024 ఎన్నికల వరకు జనం బాటలో జనసేన పాదయాత్ర నియోజకవర్గ స్థాయిలో నాలుగు మండలాలలో కొనసాగుతుందని, రాబోయే ఎన్నికలలో జనసేన పార్టీని దీవించి ఆశీర్వదిస్తారని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్ళ డేవిడ్, జిల్లా కార్యదర్శులు, సంగీత సుభాష్, చేకూరి కృష్ణంరాజు, దొంగ సుబ్బారావు, ఎంపీటీసీ బొరుసు సీతారత్నం సుబ్రహ్మణ్యం, బొక్కా ఆదినారాయణ, మండల కన్వీనర్ తోట స్వామి, అంబటి కిషోర్, నంబూరి రవి కుమార్, గుత్తుల నాగేశ్వరరావు, చింతపల్లి సత్తిపండు, పంపన సురేష్, పిల్లి శంకరం, గుత్తుల శ్రీనివాస్, కుడుపూడి శ్రీనివాస్, కట్టరాజు, చల్లా బాబి సిరిగినేడి పట్టాభి, చల్లా వెంకటేశ్వరావు, జనసేన, కొత్తపల్లి నగేష్, భావన శివశంకర్, గారపాటి త్రిమూర్తులు, తమ్మన భాస్కరరావు, పడాల అమ్మిరాజు, ఉండ్రాజు వెంకన్న, జనసైనికులు, వీర మహిళలు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## తాగునీరు అందక ఎంతో ఇబ్బంది పడుతున్న చవటపాలెం గ్రామస్థులు



సర్వేపల్లి ( జనస్వరం ) : వెంకటాచలం మండలం చవటపాలెం గ్రామం నందు 11వ రోజు శనివారం జనం కోసం జనసేన కార్యక్రమాన్ని నిర్వహించిన బొబ్బేపల్లి సురేష్ నాయుడు. ఆయన మాట్లాడుతూ చవటపాలెం గ్రామంలో గత 4 సంవత్సరాల నుంచి 30 కుటుంబాలకి తాగునీరు అందక ఎంతో ఇబ్బంది పడుతున్నారన్నారు. మండల స్థాయి అధికారుల దగ్గరికి ఎన్నోసార్లు వెళ్లడం వాళ్లకు తెలియజేయడం జరిగింది. కానీ ఆ గ్రామస్తుల సమస్య మాత్రం ఇప్పటివరకు పరిష్కారం కానటువంటి పరిస్థితి. అయితే ఈరోజు సర్వేపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ నుంచి అక్కడికి వెళ్లి గ్రామస్తులను అడిగి తెలుసుకొని వెంటనే స్థానిక సచివాలయ సిబ్బంది కి పంచాయతీ సెక్రెటరీ తెలియజేశారు. AE గారితో మాట్లాడడం జరిగింది. అదేవిధంగా మండల ఎంపీడీవో మేడం గారి దృష్టికి కూడా తీసుకువెళ్ళారు. ఈ సమస్యని వారం రోజుల లోపల పూర్తిస్థాయిలో పరిష్కారం చేయకపోతే జనసేన సొంత నిధులతో వాళ్లకి కొత్త పైపులైను వేయించి వాళ్లకు తాగునీరు అందిస్తామని గ్రామస్తులకు హామీ ఇవడం జరిగింది. గత 4 సంవత్సరాల నుంచి తాగునీరు లేక గ్రామస్తులు ఇబ్బందులు పడుతూ ఉంటే పాలకులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. ప్రజల సమస్యలు మీకు పట్టవా మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న సర్వేపల్లి నియోజకవర్గం చవటపాలెం గ్రామం, 13 వ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు గారి సొంత గ్రామం. మరి ఆ గ్రామంలో 30 కుటుంబాలకి తాగునీరు లేక గత 4సంవత్సరాల నుంచి ఇబ్బంది పడుతుంటే ఎందుకని ఈ అధికార పార్టీకి సంబంధించిన వారు వాళ్ళ సమస్యను పరిష్కరించలేదు. మంత్రి గడపగడపకు వెళ్ళినప్పుడు ప్రజలు తమ సమస్యలు తెలియజేస్తే మరి ప్రజా సమస్యలు అంటే ఎందుకు? నిర్లక్ష్య త్వరితగతిన వాళ్ళకి తాగునీరు సమస్యకి పరిష్కారం జరగాలి. అలా జరగని పక్షంలో జనసేన పార్టీ బలంగా నిలబడి సమస్య పరిష్కరించే అంతవరకు పోరాడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీహరి, ఖాజా, నవీన్, సాయి, వంశీ, తదితరులు పాల్గొన్నారు.

## సులభ్ కాంట్రాక్ట్ కార్మికుల సమ్మె – అండగా జనసేన



**తిరుపతి ( జనస్వరం )** : తిరుపతి, టీటీడీ సులభ్ కాంట్రాక్ట్ కార్మికుల సమ్మె ఐదవ రోజుకు చేరుకుంది. పూర్తి స్థాయిలో విధులు బహిష్కరించి సమ్మెలో ఉండటంతో సాయంత్రం వీరికి జనసేన పార్టీ పిఏసి సభ్యులు, ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు డా.పసుపులేటి హరి ప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షులు బత్తిన మధుబాబు ఆకలితో ఉన్న కార్మికులకు సాయంత్రం తినడానికి కిచిడి ఏర్పాటు చేయడం జరిగింది. బుధవారం రోజున టీటీడీ ఈఓ ధర్మారెడ్డి, జిల్లా తిరుపతి జిల్లా కలెక్టర్, తిరుపతి జిల్లా ఎస్పి సమ్మెలు జరుపకుండా చర్యలు తీసుకుంటాం అన్నారు. జనసేన అండగా ఉంటే వారు దానిని ఏదో శక్తుల కుట్ర ఉందని దుష్ప్రచారం చేయటం హేయమైన చర్యని ఎద్దేవా చేశారు. జనసేన పార్టీ వీరు అన్న మాటలను ఖండిస్తుందని, జనసేన పార్టీ ఎప్పుడూ ప్రజలవైపు ఉంటుందని పార్టీ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుపతి నగర ఉపాధ్యక్షులు పార్ధు, నగర కార్యదర్శి కిరణ్ కుమార్, జనసేన సీనియర్ నాయకులు పోర్లుదండాలు ఈశ్వర్ రాయల్, జిల్లా కార్యదర్శులు పి. ఆనంద్, బాటసారి, రాష్ట్ర అధికార ప్రతినిధి కీర్తన మరియు జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మే డే సందర్భంగా జనసేనపార్టీ ఆధ్వర్యంలో పోస్టర్లు విడుదల



**హైదరబాద్ ( జనస్వరం )** : మే డే సందర్భంగా వివిధ రంగాల్లోని కార్మికుల శ్రమను గుర్తు చేసుకుంటూ ప్రతి ఒక్కరికి మే డే శుభాకాంక్షలు తెలియజేస్తూ పోస్టర్ ఆవిష్కరించిన తెలంగాణ రాష్ట్ర ఇన్చార్జి నేమూరి శంకర్ గౌడ్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనసేన పార్టీ అధినేతపవన్ కళ్యాణ్ గారి స్ఫూర్తితో కరోనా సమయంలో విపత్తులో ఉన్న ప్రజలతోపాటు కనీస వేతనం కూడా తీసుకోలేని పరిస్థితిలో ఉన్న కార్మికులకు నిత్యవసర సరుకులు మరియు ఆర్థిక సహాయం చేసి ఆదుకున్న జనసైనికులు అందరిని అభినందిస్తూ కార్మికులకు అండగా ఎల్లవేళలా జనసేన పార్టీ ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కుకట్పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు మండలి దయాకర్, కొల్లా శంకర్, పెనమరెడ్డి నాగబాబు, నాగేంద్ర, తుమ్మల మోహన్, వేముల మహేష్, వెంకటేశ్వరరావు, సునీంద్రబాబు, ప్రసాద్ పసుపులేటి, ప్రసాద్ కలిగినేని తదితరులు పాల్గొన్నారు.

## తోటపల్లిగూడూరు మండల కేంద్రంలో జనం కోసం జనసేన కార్యక్రమం



**సర్వేపల్లి ( జనస్వరం ) :** సర్వేపల్లి నియోజకవర్గంలోని తోటపల్లిగూడూరు మండల కేంద్రంలోని మహలక్ష్మీపురం నందు 9వ రోజు మంగళవారం జనం కోసం జనసేన కార్యక్రమాన్ని నిర్వహించిన సర్వేపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ నాయకుడు బొబ్బేపల్లి సురేష్ నాయుడు. జనం కోసం జనసేన కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి వెళ్లి వైసీపీ ప్రభుత్వ నిరంకుశ పాలన, అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను వివరిస్తూ జనసేన పార్టీ సిద్ధాంతాలను తెలియజేయడం జరిగింది. బొబ్బేపల్లి సురేష్ నాయుడు మాట్లాడుతూ రాజధాని లేని రాష్ట్రం దేశంలో ఏదన్నా ఉందంటే అది ఆంధ్రప్రదేశ్ అన్నట్టుగా జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పరిపాలన చేస్తున్నడం సిగ్గుచేటుగా ఉంది. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడి ఇప్పటికి నాలుగేళ్లు పూర్తయింది. రాజధాని ఏది అనేది ఇంతవరకు స్పష్టత ఇవ్వలేదు. అంతటి దౌర్భాగ్యంలో వున్నాం. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడే నాలుగు సంవత్సరాలు అయితే ఇప్పటివరకు ఎక్కడ కూడా అభివృద్ధి లేనటువంటి పరిస్థితి. గ్రామాలలో చూస్తే పంచాయతీ నిధులు లేక పంచాయతీలలో కనీసం కాలువల్లో బ్లీచింగ్ కొట్టే దానికి కూడా నిధులు లేనటువంటి పరిస్థితి. పల్లెటూర్లు పట్టుకొమ్మలు అంటారు. మరి నేడు పల్లెటూర్లల్లో ఎక్కడ కూడా అభివృద్ధి జరిగిన దాఖలాలు లేవు. పల్లెలు అభివృద్ధి చెందాలన్నా, ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలన్న, రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా, రాజధాని పూర్తిస్థాయిలో ఏర్పడాలన్న ఒక జనసేనతోనే సాధ్యం. ఈరోజు గ్రామాలలో జనసేనకి పెరిగిన ఆదరణ రాబోయే రోజుల్లో రాష్ట్రంలో జనసేన విజయకేతనం ఎగరవేయడం ఖాయం. రాష్ట్ర రాజకీయాల్లో మలుపులు సర్వేపల్లి నియోజకవర్గం మీదనే ఆధారపడి ఉంటాయి. మేము జనసేన విజయకేతనం ఎగరవేసేంతవరకు అలుపెరగని పోరాటం చేస్తాం. ఈ కార్యక్రమంలో శ్రీహరి, విజయ్, శ్రావణ్, సందీప్, అభి, శివకృష్ణ, వాసు, కిషోర్, రాము, ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు

## వైసీపీ ప్రభుత్వంపై విరుచుకుపడ్డ జనసేన వీరమహిళ సోమరౌతు అనురాధ



**గుంటూరు ( జనస్వరం ) :** వైఎస్సార్సీపీ నెరవేర్చని హామీలు ఇచ్చిందని వేమూరు నియోజకవర్గ జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి సోమరౌతు అనురాధ వైఎస్సార్సీపీ ప్రభుత్వంపై విరుచుకు పడ్డారు. ఈ సందర్భంగా సిపిఎస్ రద్దు విషయంలో విఫలమైంది అన్నారు. అలానే ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ మీద చలించని ప్రభుత్వం. సంపూర్ణ మద్యపాన నిషేధం చేయడంలో విఫలమైంది అన్నారు. ఇసుక కొరత వల్ల భవన కార్మికులు ప్రజల ప్రాణాలను ఈ ప్రభుత్వం తీస్తుంది అన్నారు. అలానే ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక రాజధాని ఏమైందని, పోలవరం 2022 కి పూర్తి చేస్తామని ఇచ్చిన హామీ ఏమైందని అన్నారు. అప్పు చేస్తూ కేవలం ఈ ప్రభుత్వం పప్పు బెల్లాలు పంచినట్లు ఈ ప్రభుత్వం కొంత మందికి మాత్రమే నగదు పంచుకుంటూ పథకం పేరుతో బటన్ నొక్కుకుంటు ప్రజలందరికీ గొప్పలు చెప్పుకుంటున్న ప్రభుత్వం అవినీతి విధానాలని ప్రశ్నిస్తున్న ప్రతిపక్షాల పైన, మీడియా వారిపై దాడులు చేస్తున్నారు. అలానే ప్రజల వద్దకు ప్రజా బాటలో అలివి కానీ హామీలు ఇచ్చి నేడు ఈ వైసీపీ దౌర్జన్యం పాలనతో నష్టాలు చూస్తున్నాం అన్నారు. ఈ వైసీపీ పార్టీని అంతం చేయడానికి ప్రతి ఒక్కరూ నడుం బిగించి రండి. కదిలి రండి. మేల్కొనండి. ప్రజా ప్రభుత్వాన్ని స్థాపించడానికి జనసేన పిలుస్తుందని జిల్లా కార్యదర్శి సోమరౌతు అనురాధ పిలుపునిచ్చారు.

## ఇసుక విధానం వలన రాష్ట్ర భవిష్యత్తు నాశనం : పోతిన మహేష్

విజయవాడ ( జనస్వరం ) : జనసేన పార్టీ విజయవాడ పశ్చిమ నియోజకవర్గ ఇన్చార్జి పోతిన వెంకట మహేష్ గారి ఆధ్వర్యంలో ఇంటింటికి రాబోయే మన జనసేన ప్రభుత్వం కార్యక్రమం 18 వ రోజు 35వ డివిజన్ అధ్యక్షులు NS ప్రదీప్ రాజ్ గారి ఆధ్వర్యంలో పూర్ణానంద పేట, గుర్రాల వారి వీధి నుండి ప్రారంభించి 35వ డివిజన్ లో పలు ప్రాంతంలో పర్యటించడం జరిగింది. విద్యానికేతన్ రోడ్లో గల సాయిబాబా మందిరం కమిటీ ఆహ్వానం మేరకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొని అనంతరం సాయిబాబాకు ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం కమిటీ వారు మహేష్ గారికి ప్రత్యేక ఆశీర్వచనం సత్కారం చేసినారు. మీడియా పాయింట్ వద్ద పోతిన మహేష్ గారు ఇంటింటికి రాబోయే మన జనసేన ప్రభుత్వ కార్యక్రమంలో భాగంగా ఈరోజు 35 డివిజన్లోని పలు ప్రాంతాల్లో పర్యటించడం జరిగిందని ఈకార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి వెళ్లి జనసేన పార్టీ తరఫున పవన్ కళ్యాణ్ గారు ఈ రాష్ట్రంలో ఒక ప్రతిపక్ష నేతగా చేసినటువంటి పోరాటాలను ప్రజలకు తెలియజేయడం జరిగిందని ,ఇసుక పాలసీ స్టీల్ ప్లాంట్ ,అమరావతి ఉద్యమం, కౌలు రైతులు, గోతులు పడ్డ రోడ్ల, యువతకి సంబంధించిన జాబ్ కేలండర్ ప్రతి అంశం మీద స్పందించినటువంటి వ్యక్తి పవన్ కళ్యాణ్ గారని అటువంటి వ్యక్తికి అవకాశం కల్పిస్తే ఈ రాష్ట్రంకు మంచి జరుగుతుందని, సంక్షేమం అభివృద్ధి అర్హులైన ప్రతి ఒక్కరికి దక్కుతాయని, రాష్ట్ర అభివృద్ధి ఒక నిజాయితీపరుడైన నాయకుడు చేతికి వెళ్తే ఈ రాష్ట్రం శరవేగంగా అభివృద్ధి చెంది ఉపాధి అవకాశాలు వస్తాయని, సొంతింటి కల నెరవేరుస్తామని చెప్పి హామీ పత్రాలు ఇచ్చి ఈరోజు మమ్మల్ని డబ్బులు కట్టమంటున్నటువంటి దుర్మార్గుడు జగన్మోహన్ రెడ్డి అని మాకు ఇంటి పట్టా ఇస్తానని ఆశ చూపి హామీ పత్రాలు కూడా ఇచ్చి ఈ రోజున వాలంటీర్ల ద్వారా లక్షల రుపాయలు డబ్బులు కట్టమని మమ్మల్ని ఒత్తిడి చేస్తున్నారని, ప్రతిరోజు కూలి పని పనిచేసి బ్రతికే మాకు లక్షలు కట్టమంటే మేము ఏ విధంగా కట్టగలమని, మహిళలు ఆవేదన వ్యక్తం చేసిన అంశాన్ని పవన్ కళ్యాణ్ గారి దృష్టిలో ఉంచుతామని, స్థానిక కార్పొరేటర్ ఎన్నికల సమయంలో తప్ప ప్రజలకు అందుబాటులో ఉండటం లేదని, కార్పొరేటర్ స్థానికుడు కాకపోయినా అతనికి అవకాశం కల్పించామని కానీ ఇప్పుడు అతని అడ్రస్ ఎక్కడో మాకు తెలియడం లేదని స్థానిక కార్పొరేటర్ కనిపించి రెండేళ్లు అయిందని మా సమస్యలు పట్టించుకునే నాధుడే లేడని స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున ఆవేదన వ్యక్తం చేస్తున్నారని అందుకనే వైసీపీ నాయకుల కల్ల బొల్లి మాటలు నమ్మితే ప్రజలు ఇబ్బందులు గురి కావాల్సి వస్తుందని, జగన్మోహన్ రెడ్డి గారు దళితులకు చేసినటువంటి ద్రోహాన్ని అందరూ కూడా గ్రహించాలని, దళితులకు సంబంధించిన అనేక పథకాలు రద్దు చేశారని విదేశీ విద్య పథకానికి అంబేద్కర్ గారి పేరు తీసి వైఎస్ఆర్ పేరు పెట్టడం జరిగిందని అదేవిధంగా 200 యూనిట్ల లోపు కరెంట్ బిల్లు వీరు కట్టాల్సిన అవసరం లేదని కానీ ఈరోజు జగన్మోహన్ రెడ్డి గారి ప్రభుత్వంలో అవి కూడా చెల్లించాల్సిన పరిస్థితి అని సుమారు 26, 27 ఎస్సీ ఎస్టీలకు సంబంధించిన పథకాలు రద్దు చేసినటువంటి వ్యక్తి జగన్మోహన్ రెడ్డి గారు అని ఈ దళిత ద్రోహ ప్రభుత్వంనకు ప్రజలందరూ కూడా బుద్ధి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు, జనసేన నాయకులు, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సైనికుల సమస్యలపై వినతిపత్రం



**ధర్మవరం ( జనస్వరం ) :** ఎక్స్ సర్వీస్ మెన్ అసోసియేషన్ రిక్వైర్మెంట్ Hon|| ప్రెసిడెంట్ పెద్దిరెడ్డి,ప్రెసిడెంట్ పి.వి రామిరెడ్డి,వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాసరెడ్డి ల ఆధ్వర్యంలో 30 మంది Ex జవాన్ లు ధర్మవరంలో వారికి ఉన్నటువంటి సమస్యల గురించి చిలకం మధుసూదనరెడ్డికి వినతిపత్రం అందజేయడం జరిగింది. వారి సమస్యలు అసోసియేషన్ కమ్యూనిటీ హాల్, కేంద్ర ప్రభుత్వం G.O ప్రకారం ప్రతి రిటైర్డ్ జవాన్ కు 5 ఎకరాల పట్టా, హౌస్ సైట్స్, డీసి లాండ్స్ అలాట్మెంట్, కాలనీ లో కమ్యూనిటీ హాల్ కు 15 సెంట్లు ఈ సమస్యలు అన్ని జనసేన పార్టీ చిలకం మధుసూదన రెడ్డి విన్న తర్వాత తప్పకుండా నేను ఎమ్మెల్యే అయ్యాక వారికి సైనిక పూరి కాలనీ, కమ్యూనిటీ హాల్ కట్టించేకి కృషి చేస్తానని వారికి మాట ఇవ్వడం జరిగింది.

## అనంత కష్టాలు కనిపించలేదా ? జగన్ రెడ్డి



**అనంతపురం ( జనస్వరం ) :** రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి తన స్వగృహంలో ప్రెస్ మీట్ నిర్వహించారు. మీడియా ముఖంగా మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నిన్న నార్పల సభకు కేవలం పంచతంత్ర కథలు చెప్పేకి వచ్చాడని ఆవేదన వ్యక్తం చేశారు. ఆకాశమార్గాన వెళితే ప్రజల కష్టాలు ఎలా కనిపిస్తాయంటూ, అదే రోడ్డు మార్గాన వెళ్తే నీకు వున్న ప్రజా వ్యతిరేకత ఎలా ఉంటుందో మా ధర్మవరం ప్రజలు నిన్న మీకు బాగా చూపించారని అన్నారు. మీ కేతిరెడ్డి చేసిన మోసాన్ని వివరించడానికి వచ్చిన రైతుల నుండి తప్పించుకొని పారిపోవడం ఏంటని ధ్వజమెత్తారు. అనంత రైతుల కష్టాలు ప్రజా సమస్యలు నీకు పట్టవా అంటూ తీవ్రంగా మండిపోయారు.

## చీపురుపల్లి జనసైనికులకు అండగా జనసేన నాయకులు

**చీపురుపల్లి ( జనస్వరం ) :** బెవరపేట గ్రామస్తులు దెబ్బలు తిన్న బాధితులను కలిసి వారి బాగోగులు అడిగి తెలుసుకొని వారికి జనసేన నాయకులు తుమ్మగంటి సూరినాయుడు ధైర్యం చెప్పారు. అలాగే ఈ నెల 29 వ తేది నా మిమ్మల్ని కలవడానికి జనసేన పార్టీ నాయకులు జనసేన పార్టీ నాయకులు నాదెండ్ల మనోహర్ గారు వస్తున్నారు. మీకు అన్ని విధాలుగా అండదండలు ఉంటుందని జనసైనికులు ఎవరికీ భయపడుద్దని మీ వెంట మీతోనే మీ కష్టసుఖంలో పవన్ కళ్యాణ్ గారు ప్రత్యేకంగా చెప్పారన్నారు. కావున మీ అందరూ ధైర్యం కోల్పోవద్దని న్యాయం మీ వెంటే ఉంటుందని తెలిపారు. ఈ దాడికి పాల్పడిన వైఎస్ఆర్ గుండాలను పోలీసు వారు అరెస్ట్ చేస్తారని మేము నమ్ముతున్నాము లేని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని, అలాగే న్యాయ పోరాటం చేస్తామని తెలిపారు. కావున జిల్లా ఎస్పీ గారు కలుగు చేసుకుని వెంటనే దుండగులను అరెస్టు చేయాలని విజ్ఞప్తి చేశారు.



## కదిరి లక్ష్మి నరసింహ స్వామి దేవాలయంలో గోవులను దొంగలిస్తున్న వైనం

**కదిరి ( జనస్వరం )** : శ్రీ మధ్ ఖాద్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయానికి సంబందించిన గోవులను కొంతమంది అనుమతి లేకుండా ఆలయంలో పనిచేసే వ్యక్తుల పేరు చెప్పి అక్రమంగా తరలిస్తున్నారని జనసేన నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అక్రమ రవాణాను అడ్డుకున్న స్థానికులపై నోటికి వచ్చినట్లుగా దుర్భాషలాడడం జరిగింది. అంతే కాకుండా అధికారుల పేరు చెప్పి తప్పించుకోవాలని ప్రయత్నం చేశారు. ఇదే విషయమై ఆలయ కార్య నిర్వహణ అధికారికి తెలియజేస్తే మేము ఎవరికీ ఏటువంటి అనుమతులు ఇవ్వలేదని తెలిపారు. ఇదే విషయంపై కదిరి పట్టణంలో ఉన్నటువంటి బీజేపీ పార్టీ, విశ్వ హిందు పరిషత్, జనసేన పార్టీ ఇంచార్జ్ భైరవ ప్రసాద్ కలిసి ఆలయ ఈవో కి వినతి పత్రం అందించడం జరిగింది. ఆలయ E.O కూడా స్పందించి ఇటువంటి చర్యలకు పాల్పడిన వారిపై తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. భక్తులు తమ భక్తి ప్రపత్తులతో స్వామి వారికి గోవులను వదిలి వెళ్ళడం జరుగుతోందని అటువంటి గోవులను పరిరక్షించాల్సిన అధికారులు వాటి పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. గతంలోనే గోశాలని ఏర్పాటు చేసి కదిరి పట్టణంలో ఉన్న గోవులను గోశాలకు తరలించి రక్షించాలని, ఎందుకంటే నిత్యం గోవులు పట్టణంలో ఎక్కడ చూసినా రోడ్డు ప్రమాదాలకు గురి



అయ్యి చనిపోతున్నాయని, తెలియని వింత రోగాలతో మరణిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పార్టీ పట్టణ అధ్యక్షులు నంది శెట్టి బాబు, బీజేపీ పార్టీ కదిరి పట్టణ ప్రధాన కార్యదర్శి రవిచంద్ర నాయుడు, విశ్వ హిందు పరిషత్ నాయకులు మనోహర్ రెడ్డి, జనసేన పార్టీ జిల్లా కార్యక్రమాల నిర్వహణ కమిటీ సభ్యులు లక్ష్మణ కుటాల, ఐటి వింగ్ కోఆర్డినేటర్ రాజేంద్ర ప్రసాద్, సీనియర్ నాయకులు రవీంద్ర, అంజిబాబు, రవి కుమార్, మిథున్, చిన్నా, అరవింద్, మహేష్ తదితర జనసైనికులు, బీజేపీ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి : బొంతు రాజేశ్వరరావు



**రాజోలు ( జనస్వరం )** : ఇటీవల కురిసిన అకాల వర్షాలకు నష్టపోయిన రైతులను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని రాజోలు నియోజకవర్గం జనసేన నాయకులు బొంతు రాజేశ్వరరావు గారు అన్నారు. రాజోలు మండలం చింతలపల్లి గ్రామం లో తడిచిన వరి పణలను ఆయన పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ.. వర్షాల కారణంగా రైతులు ఇబ్బందులు పడుతున్నారని, వారిని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఇంటిపల్లి ఆనంద్ రాజుగారు, దొమ్మేటి సత్యనారాయణ గారు పలువురు జనసేన నాయకులు పాల్గొన్నారు.

## డొక్కా సీతమ్మ చలివేంద్రం ఏర్పాటు చేసిన గుడివాడ పట్టణ జనసైనికులు

**గుడివాడ ( జనస్వరం )** : కృష్ణాజిల్లా గుడివాడ పట్టణ స్థానిక బస్టాండ్ సెంటర్లో డొక్కా సీతమ్మ చదివేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా గుడివాడ పట్టణ జనసేన నాయకులు డాక్టర్ మాచర్ల రామకృష్ణ మాట్లాడుతూ మానవసేవ మాధవసేవ అనే నినాదంతో జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గారి స్ఫూర్తితో డొక్కా సీతమ్మ చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేసినారు. ఈ కార్యక్రమానికి ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఫుల్ గాస్పెల్ చర్చ్ అధినేత అప్పికట్ల జాషువా




గారికి, ముస్లిం మత పెద్దలు ఇమామ్ గారికి, సత్యనారాయణ స్వామి గుడి పూజారి కుమార్ గారికి మా హృదయపూర్వక కృతజ్ఞతలు అని తెలియజేశారు. కుల మతాలతీతంగా ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశామని సమాజానికి దేశానికి పనిచేయడమే లక్ష్యంగా పనిచేస్తున్న జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ గారికి మేము కార్యకర్తలుగా పనిచేయడం అదృష్టంగా భావిస్తున్నామని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో కొనకళ్ళ సీతయ్య గారు, జనసేన పార్టీ పట్టణ ముస్లిం మైనారిటీ నాయకులు షేక్ మీరా షరీఫ్ గారు, నూనె అయ్యప్ప, గంటా అంజి, చరణ్, నాగ సాయి, సాయి, ఆర్య మాస్టర్, మరియు జన సైనికులు పాల్గొన్నారు.

## చిలకలూరిపేట జనసేన పార్టీ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు

**చిలకలూరిపేట ( జనస్వరం )** : జనసేన పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలోని గడియార స్తంభం సెంటర్ నందు మంచినీటి చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి తోటరాజ రమేష్ మంచినీటి చలివేంద్రాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా రాజా రమేష్ మాట్లాడుతూ జనసేన పార్టీ నాయకులు మండల లేని చరణ్ తేజ ఆధ్వర్యంలో మంచినీటి చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం చాలా సంతోషమని అన్నారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ గారి ఆశయాలకు అనుగుణంగా , పవన్ కళ్యాణ్ గారిని స్ఫూర్తిగా తీసుకొని చిలకలూరిపేట జనసేన




పార్టీ పనిచేస్తుందని అందులో భాగంగా ఎండల తీవ్రత దృష్ట్యా ప్రజల దాహార్తిని తీర్చే విధంగా పట్టణంలో మంచినీటి చలివేంద్రాన్ని ఏర్పాటు చేయటం జరిగింది అన్నారు. రానున్న కాలంలో పట్టణంలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో మరికొన్ని మంచినీటి చలివేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా సంయుక్త కార్యదర్శి షేక్ సుభాని, చిలకలూరిపేట మండల అధ్యక్షులు పఠాన్ ఖాదర్ బాషా, చిలకలూరిపేట నియోజకవర్గ నాయకులు షేక్ మునీర్ హసన్, స్టీల్ అంజి, సాంబ, శివశంకర్ ,సాయి, వెంకటేష్, సూర్య, వెంకటస్వామి, జానీ భాష, శ్రీనివాసరావు, జగన్, పెద్దింటి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ కందుల ఆధ్వర్యంలో పవనన్న ప్రజాబాట కార్యక్రమం

విశాఖపట్నం ( జనస్వరం) : దక్షిణ నియోజకవర్గం లో నియోజకవర్గ జనసేన నాయకులు, 32వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ కందుల నాగరాజు చేపడుతున్న కార్యక్రమం పవనన్న ప్రజాబాట కార్యక్రమం గురువారం నాటికి 32వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా డాక్టర్ కందుల నాగరాజు దంపతులు దుర్గాలమ్మ గుడి, ఆంజనేయ స్వామి ఆలయం, సంపత్ వినాయక




టెంపుల్ సందర్శించి పూజలు నిర్వహించారు. పవనన్న ప్రజాబాట కార్యక్రమంలో భాగంగా 35 వ వార్డులో పూర్ణ మార్కెట్ ఏరియా, ప్రసాద్ గార్డెన్, కల్లు పాకలు వంటి ప్రాంతాలలో పర్యటించారు. ఈ ప్రాంతంలోని ప్రతి ఇంటి గడపగడప వెళ్లారు. పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రి అయితే రాష్ట్రానికి జరగబోయే మంచిని ఆయన ప్రజలకు వివరించారు. రాష్ట్ర అభివృద్ధి కోసం పవన్ కళ్యాణ్ కచ్చితంగా ముఖ్యమంత్రి కావాలని ఆయన చెప్పారు. ప్రజా సమస్యలపై పవన్ కళ్యాణ్ నేతృత్వంలో జనసేన నాయకులు చేస్తున్న పోరాటాలను కూడా ప్రజలకు వివరించారు. వచ్చే ఎన్నికలలో రాష్ట్రంలో అధికార మార్పు తప్పదని స్పష్టం చేశారు. జనసేన వెంటే ప్రజలు ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు రఘు, త్రినాథ్, లక్ష్మి, అర్జున, గాజుల శ్రీను, కందుల నలినీ దేవి, స్వాతి, కేదార్నాథ్, బద్రీనాథ్ తో పాటు పలువురు జనసైనికులు, వీర మహిళలు పాల్గొన్నారు.

## ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేసేందుకే ముఖ్యమంత్రి సభలు : జయరాం రెడ్డి

అనంతపురం ( జనస్వరం ) : రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు అనంతపురం జిల్లాకు విచ్చేసి, నార్పల బహిరంగ సభలో వసతి దీవెన పథకాన్ని ప్రారంభించిన పథకాన్ని మరీ ప్రారంభిస్తూ ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తూ విద్యార్థులతో, నాయకులతో గొప్పలు చెప్పించుకుని పైశాచి ఆనందం పొందుతున్నారని అనంతపురం జిల్లా ఉపాధ్యక్షులు జయరాం రెడ్డి అన్నారు ఈ బహిరంగ సభకు SKU విద్యార్థులని, JNTU విద్యార్థుల్ని, అనంతపురం జిల్లా వ్యాప్తంగా విద్యార్థులందరినీ బలవంతంగా తరలించి... విద్యార్థులకు సరైన వసతులు కల్పించకుండా ఒకరిద్దరు అస్వస్థకు గురి అయినారని ఆవేదన వ్యక్తం చేశారని అన్నారు. విద్యా సంవత్సరం పూర్తి కావస్తున్న దశలో విద్యార్థుల పరీక్షా కాలంలో మరీ ముఖ్యంగా పరీక్షలను అనంతపురం జిల్లాకు చెందిన విద్యాశాఖ అధికారులు వాయిదా వేసి విద్యార్థుల్ని బహిరంగ సభలకు తరలించడం దుర్మార్గమైన చర్య. యూనివర్సిటీలకు చెందిన విసిలు, విద్యాశాఖ అధికారులు అందరూ వైసిపి కార్యకర్తల్లాగా ప్రవర్తించడం సిగ్గుచేటు. వేదిక మీద ఉన్న ముఖ్యమంత్రి గారి దగ్గర నుంచి వైసిపి నాయకులందరికీ సరైన ఇంగిత జ్ఞానం లేకుండా విద్యార్థుల ముందర రాజకీయాలు ప్రస్తావన చేయడం... ప్రతిపక్షాలను విమర్శించడం నీచమైన హేయమైన చర్య... జనసేన పార్టీ తరఫున తీవ్రంగా ఖండిస్తున్నాం. జగన్మోహన్ రెడ్డి గారు అనంతపురం జిల్లా ద్రోహని ఈ సభ ద్వారా మరొక మారు నిరూపించుకున్నారు, ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి జిల్లాలో ఉన్నటువంటి సమస్యల్ని పరిష్కరించలేదు, కనీసం ఎన్నికల తరంలోనైనా జిల్లాకు లబ్ధి చేకూరుస్తారనుకుంటే ఏమీ చేకూర్చకపోవడం ఆశ్చర్యానికి గురి చేసింది. అనంతపురం కరువు జిల్లాకు చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు వైసిపి నాయకులు అనంతపురం జిల్లా సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి సాధించడంలో పూర్తిగా విఫలమైనారు అని ఈ బహిరంగ సభ ద్వారా తేటతెల్లమైపోయిందని అన్నారు.

